రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
PRAJA TELEVISION
The People's Favour
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
APTEL/2001/5268

# ప్రజాతీర్పు

The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 320 | హైదరాబాద్ | ఆదివారం 27 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# ఉద్యోగులకు ఒక డీఏ



వచ్చే నెల 30లోపు కులగణన

పీపీపీ విధానంలో రోడ్ల నిర్మాణం

పేదల్లో అతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

దీపావళి కానుకగా నిర్మాణాలకు శ్రీకారం

ధాన్యం సేకరణకు ఆరు వేలకు పైగా కేంద్రాల ఏర్పాటు

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

దీపావళి టపాసుల కంటే ముందే రాజకీయ బాంబులు : పొంగులేటి

**రాష్ట్రంలోని పేదల్లో అతి పేదలకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీపావళి కానుకగా ఈ మేరకు ప్రకటించింది. అయితే పండుగ రోజు అమావాస్య కాబట్టి, ఆ తర్వాత (ఒకట్రెండు రోజులకు) వాటి నిర్మాణాలకు శ్రీకారం చుడతామని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో ఒక దాన్ని దీపావళి కానుకగా ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన వివరించారు.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి సుమారు ఐదు గంటలపాటు కొనసాగిన ఈ భేటీ వివరాలను బీసీ సంక్షేమం, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పొంగులేటి మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో ఒక్కదాన్ని మాత్రమే ఇస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వారు ఈ విషయాన్ని అర్థం చేసుకుని, ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 317 జీవో, 46 జీవోలకు సంబంధించి ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం తన నివేదికను సమర్పించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో స్పౌజ్, హెల్త్, మ్యూచువల్ ప్యాటర్న్‌లలో బదిలీలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ధాన్యం సేకరణకు గాను మొత్తం ఆరువేల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు క్యాబినెట్ గ్రీన్ సిగల్ ఇచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రూ.20 వేల కోట్ల విలువైన ధాన్యం రైస్ మిల్లుల వద్ద ఉండిపోయిందని గుర్తు

- మిగతా 2వ పేజీలో



# సమగ్ర కులసర్వేలో ప్రామాణిక పద్ధతులు పాటించాలి

సర్వే ప్రశ్నావళిలో ఎలాంటి అంశాలు చేర్చారో వివరాలను అఖిలపక్షంతో చర్చించాలి

సమగ్ర కులసర్వేను స్వతంత్ర కులసర్వే కమిషన్‌ను నియమించి వివరాలను సేకరించాలి

సంచార, అర్ధసంచార, విముక్తజాతుల వివరాలను ప్రత్యేకంగా వారు నివాసాలు ఉండే ప్రాంతాలను గుర్తించి వివరాలను సేకరించాలి.

కులగణనపై పబ్లిక్ హియరింగ్‌లో అభిప్రాయాలు, సూచనలు వ్యక్తం చేసిన అఖిలపక్ష కులసంఘాల ప్రతినిధులు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

రాష్ట్రప్రభుత్వం త్వరలో చేపట్టబోయే ఇంటింటి సమగ్ర కులసర్వేకు సంబంధించిన ప్రశ్నావళిలో ఉండే అంశాలను బహిర్గతం చేసి అఖిలపక్ష కులసంఘాలతో చర్చించి సమగ్ర వివరాల సేకరణకు ప్రభుత్వం ముందుకు రావాలని కులగణనపై జరిగిన పబ్లిక్ హియరింగ్‌లో కులసంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్, తెలంగాణ బి.సి. ఉద్యోగుల ఫెడరేషన్‌లు సంయుక్తంగా కులగణనపై పబ్లిక్ హియరింగ్ కార్యక్రమాన్ని చేపట్టాయి. పబ్లిక్ హియరింగ్ జ్యూరీ ప్యానెల్‌గా జస్టిస్ వి.చంద్రకుమార్, బి.సి. కమిషన్ పూర్వ ఛైర్మన్ డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణ పాలిట దండుపాళ్యం ముఠాలా మారిన సీఎం సోదరులు..!

## విమర్శించిన కేటీఆర్



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు తెలంగాణ పాలిట దండుపాళ్యం ముఠాలా మారారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. న్యాయవాది భూములకే సీఎం సోదరులు ఎసరు పెట్టినట్లు వార్తలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. బాధిత వ్యక్తి న్యాయం కోసం పోలీసుల వద్దకు వెళ్తే.. సీఎం సోదరులతో సెటిల్ చేసుకోమని చెబుతారా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్నది పోలీసులా? రేవంత్ ప్రైవేట్ సైన్యమా? న్యాయవాదికే న్యాయం దక్కకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటి..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఓ వైపు రాష్ట్రంలో ఉన్న సోదరులకు తెలంగాణ ఆస్తులను దోచి పెడుతూ.. మరోవైపు అమెరికాలో తమ్ముడి కంపెనీతో 1000 కోట్ల ఒప్పందంతో ఏం సందేశం ఇస్తున్నట్లు..? అని నిలదీశారు. రాకేష్ రెడ్డి తండ్రి సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో పని చేసినందుకు మీరు ఆ కుటుంబానికి ఇచ్చిన బహుమానం ఇదేనా..? అని కేటీఆర్ అడిగారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి ఆప్ దూరం.. మిత్రపక్షాల కోసం కేజ్రీవాల్ ప్రచారం



2లో

## నేను చెబుతున్నది నిజమని బిడ్డలపై ప్రమాణం చేస్తా



(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి)

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో జరుగుతున్న ఆస్తుల తగాదాపై వైఎస్ షర్మిల మరోసారి మీడియాకు వివరించారు. ఆస్తుల పంపకం విషయంలో నేను చెబుతున్నది నిజమని బిడ్డలపై ప్రమాణం చేస్తానని నిన్నచెప్పిన విషయాలన్నీ నిజమని వైవీ సుబ్బారెడ్డి ప్రమాణం చేయగలరా అంటూ ప్రశ్నించారు. ఒక దశలో ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. పేర్లు పెట్టుకున్నంత మాత్రాన ఆస్తులు ఇవ్వాలని ఉందా. ఆస్తులు నావైతే నేను కూడా జైలుకు వెళ్లాలి కదా అంటూ సుబ్బారెడ్డి లేవనెత్తిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆస్తులు భారతి కి చెందినవైతే ఆమె కూడా జైలుకు వెళ్లాలి కదా అంటూ ఎదురు ప్రశ్నించారు. విజయమ్మను కోర్టుకు లాగారంటే దానికి కారణం ఎవరు. సొంత కుమారుడే తల్లిని కోర్టుకు లాగడం దారుణం కాదా అని నిలదీశారు. జగన్ కోసం రెండు ఎన్నికల్లో పాదయాత్ర చేశానని, నా మేలు కోసం ఆయన ఏమైనా చేశారా ? ఐదేళ్లపాటు ఎంవోయూ పత్రాలు నా వద్దే ఉన్నాయని వెల్లడించారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఆ ఎంవోయూ నేను వాడుకోలేదని , వైఎస్ కుటుంబం గురించి చెడ్డగా చెప్పుకుంటారనే ఎంవోయూపై మాట్లాడలేదని అన్నారు. సుబ్బారెడ్డి ఆలోచించి మాట్లాడాల్సిందని పేర్కొన్నారు.

# మేఘా సంస్థకు మరో అరుదైన అవకాశం..

## స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ బాధ్యతలు అప్పగించిన సర్కార్



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి ముందుకు వచ్చింది మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ . మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి 200 కోట్ల సాయం ప్రకటించింది. వీటితో యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను స్వీకరించింది. తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకువచ్చేలా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా హైదరాబాద్

- మిగతా 2వ పేజీలో

# సన్న వడ్లకు రూ. 500 బోనస్..



రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. మరో రెండు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవునున్న నేపథ్యంలో ఇవాళ్టి కేబినెట్ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై కేబినెట్ చర్చించింది. ఇప్పటి వరకు వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. ముఖ్యంగా ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమికేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కామారెడ్డి జిల్లాలోని మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసింది. ప్రస్తుతం ఉన్న హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంచాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అలాగే, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన రిపోర్ట్‌పై చర్చించిన కేబినెట్ కొన్ని నిర్ణయాలు తీసుకుంది. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక రెరాలో 54 ఉద్యోగాలు భర్తీ చేయాలని తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమీషన్‌ను ఆదేశించింది. ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్‌గ్రౌండ్స్ భూమి బదలాయించాలని కేబినెట్ నిర్ణయించింది.

## ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల వేళ.. అన్ని విమానాలను రద్దు చేసిన ఇరాన్




- 3లో




## మంచిర్యాల జిల్లా నస్పూర్ లో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ

(ప్రజాతీర్పు ప్రతినిధి, మంచిర్యాల)

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ అందుబాటులోకి వచ్చిందని డైరెక్టర్ తెలిపారు. నేర న్యాయవ్యవస్థ నిర్వహణలో విశ్వసనీయమైన శాస్త్రీయ సేవలను అందిస్తూ శాస్త్రీయ పరిశోధన రంగంలో స్థిరమైన పురోగతిని సాధిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీని మంచిర్యాల జిల్లాతో పాటు కొమరం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి జిల్లాలోని రామగుండం సబ్ డివిజన్ పరిధిలో అందుబాటులో ఉండే విధంగా మంచిర్యాల జిల్లా సిసి నస్పూర్ లో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఏర్పాటు చేయడం జరిగిందని ఇకపై ఈ నాలుగు జిల్లాలకు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. హత్య, మానభంగం, దోపిడీ కేసుల్లో, అనుమానాస్పద పరిస్థితుల్లో మరణం సంభవించిన మరణ కారణం తెలుసుకోవడం నేర దర్యాప్తులో అతి ముఖ్యమైన అంశం అని ఇలాంటి కేసుల్లో వైద్య అధికారి శవాన్ని పరీక్షించి కడుపులోని భాగాలు రక్తం, మెదడు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు మొదలగు శరీర భాగాలు తీసి గతంలో కరీంనగర్, హైదరాబాద్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ కి పంపి వాటిని పరీక్షించే వారని కానీ ఇప్పుడు మంచిర్యాల ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ విభాగంలో పనిచేసే నిపుణులు శాస్త్రీయ విజ్ఞానంతో పరీక్షిస్తారని తెలిపారు. కాబట్టి నాలుగు జిల్లాల పోలీస్ అధికారులు ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని లాబొరేటరీ నిర్వాహకులు ఒక ప్రకటనలో కోరారు. ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఏర్పాటు పట్ల మంచిర్యాల ప్రాంత ప్రజలు అధికారులు నాయకులు హర్షం వ్యక్తంచేశారు.



## విద్యుత్ కొనుగోళ్లలో జగన్ క్విడ్ ప్రోకో విధానం : ఏపీ మంత్రి గొట్టిపాటి

వైసీపీ హయాంలో విద్యుత్ కొనుగోళ్లలో జగన్ క్విడ్ ప్రోకో విధానం ద్వారా వచ్చిన సొమ్మును వైఎస్ జగన్ తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించారని ఏపీ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమర్ ఆరోపించారు. ఐదేళ్లలో జరిపిన విద్యుత్ కొనుగోళ్లలో జగన్ ప్రభుత్వం పారదర్శకత పాటించలేదని విమర్శించారు. జగన్, పెద్దిరెడ్డి బొగ్గు కొనుగోళ్ల వ్యవహారం రహస్యంగా నడిపించారని పేర్కొన్నారు. ఏపీలో ఇంధన సర్దుబాటు ఛార్జీల వసూళ్లకు జగనే అనుమతి ఇచ్చారని వెల్లడించారు. ఆయన అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రస్తుతం ప్రజల మీద బారం పడుతుందని వివరించారు. ఏపీ జెన్‌కోను నిర్వీర్యం చేశారని, ప్రజావసరాల కోసం ఇష్టారాజ్యంగా ప్రైవేట్ వ్యక్తుల నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోళ్లు చేశారని మండిపడ్డారు. జగన్ కారణంగా ప్రస్తుతం ఏపీ ప్రజల మీద 2023-24 సంవత్సరానికి మరో రూ. 11,826 కోట్ల భారం పడుతుందని వెల్లడించారు.




## మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి ఆప్ దూరం.. మిత్రపక్షాల కోసం కేజ్రీవాల్ ప్రచారం

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నిర్ణయించింది. అయితే ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ), శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ-ఎస్పీ, కాంగ్రెస్‌తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) కూటమికి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ విషయాన్ని శనివారం తెలిపారు. 'పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మహారాష్ట్ర ఎన్నికల్లో ఎంవీఏ అభ్యర్థుల కోసం ప్రచారం చేస్తారు. ఆమ్ ఆద్మీ పార్టీ మహారాష్ట్రలో పోటీ చేయదు' అని ట్వీట్ చేశారు. కాగా, మహారాష్ట్రలో అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారం కోసం శివసేన (యూబీటీ), ఎన్సీపీ-ఎస్పీ తమ పార్టీని సంప్రదించినట్లు ఆప్ వర్గాలు తెలిపాయి. అలాగే జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ నేతృత్వంలోని అధికార జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) తరపున కూడా అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేస్తారని చెప్పారు. మరోవైపు మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరుగనున్నది. జార?ండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబర్ 23న రెండు రాష్ట్రాల్లో ఓట్లను లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

# ఉద్యోగులకు ఒక డీఏ

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఇందుకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వానికి పలు సూచనలు చేసిందని తెలిపారు. వాటి ప్రకారం ధాన్యం సేకరణ నుంచి డిఫాల్టర్లను పూర్తిగా తప్పించేందుకు మంత్రివర్గం నిర్ణయించిందని వివరించారు. ప్రముఖ నటుడు బాలకృష్ణకు చెందిన సినిమా స్టుడియోకు ప్రభుత్వం భూములు కేటాయించిందా? అని పాత్రికేయులు అడగ్గా%ఔ% అలాంటిదేమీ లేదని పొంగులేటి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో రాజకీయ బాంబులు పేలతాయని మీరు తాజాగా చెప్పారు కదా? అవి ఎప్పుడు పేలబోతున్నాయి అని అడగ్గా%ఔ% 'దీపావళి టపాసుల కంటే ముందే అవే పేలతాయి%ఔ%' అని ఆయన జవాబిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ%ఔ% రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 17న జీవో 18ని విడుదల చేసిందని గుర్తు చేశారు. దాని ప్రకారం అసెంబ్లీలో చేసిన తీర్మానం మేరకు సామాజిక, ఆర్థిక, కుల సర్వే (గణన)కి సంబంధించిన విధి విధానాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. నవంబరు 30లోపు ఆ సర్వేను పూర్తి చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఇందుకు సంబంధించి సోమవారం జిల్లా కలెకర్లతో సమావేశాలు నిర్వహిస్తామనీ, మండలాధికారులకు శిక్షణా కార్యక్రమాలు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సర్వేకు సంబంధించి 150 ఇండ్లను ఒక గ్రూపుగా పరిగణిస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లాల్లో అధికారులు



50 ఇండ్ల చొప్పున సర్వే నిర్వహించారని వివరించారు. తద్వారా ఒక్కో ఇంటి సర్వేకు ఎంత సమయం పడుతుందనే విషయాన్ని వారు అంచనా వేశారని తెలిపారు. ఆ ప్రకారంగా 20 రోజుల్లోపు సర్వేను పూర్తి చేయొచ్చనే నిర్ధారణకు వారు వచ్చారని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. గత బీఆర్ఎస్ సర్కారు ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వే అంటూ హడావుడి చేసినా, దాని వివరాలను మాత్రం వెల్లడించలేదని విమర్శించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ మార్గదర్శక త్వంలో కాంగ్రెస్%ఔ% కులగణనకు కట్టుబడి ముందుకె ళుతోందని చెప్పారు. మన రాష్ట్రంలో చేపట్టబోయే సర్వేను పూర్తిగా పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రజలందరూ సరైన సమాచారాన్ని సర్వే అధికారులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చాలా కాలంగా కుల గణనకు డిమాండ్ చేస్తున్న సంఘాలు సైతం ప్రభుత్వం చేపట్టబోయే ఈ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ఆర్థిక పరిస్థితి సంక్లిష్టంగా ఉన్నప్పటికీ ఉద్యోగులకు ఒక్క డీఏ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించిందని తెలిపారు. ఫలితంగా రాష్ట్ర ఖజానాపై ఏడాదికి రూ.3 వేల కోట్లు, నెలకు సగటున రూ.230 కోట్ల భారం పడుతుందని పొన్నం ఈ సందర్భంగా విశ్లేషించారు. అయినా 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో ఒకదాన్ని తక్షణమే ఇచ్చేందుకు మంత్రివర్గం నిర్ణయించిందని తెలిపారు. ఈ విషయాన్ని ఉద్యోగులందరూ సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరారు. ప్రతిపక్షాలు దీనిపై రాజకీయాలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత సంక్లిష్టంగా ఉన్న తరుణంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు%ఔ% కిందిస్థాయిలో ఆచితూచి అడుగులేయాలనే అభిప్రాయం మంత్రివర్గ సమావేశంలో వ్యక్తమైందని సమాచారం. అలాగాకుండా 'కొత్త రోడ్లేస్తాం, కొత్త పాఠశాలలు, కళాశాలలు కట్టిస్తాం' అంటూ ఇబ్బడి ముబ్బడిగా హామీలిస్తే ఆ తర్వాత వాటిని అమలు చేయలేక ఇబ్బంది పడాల్సి వస్తుందంటూ మంత్రులు అభిప్రాయపడ్డట్టు వినికిడి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలనే అమలు చేయలేక ఇప్పటికే సతమతమవుతున్న తరుణంలో ప్రజలు, పార్టీ క్యాడర్ మెప్పు కోసం లేనిపోని వాగ్దానాలు చేస్తే ముందు ముందు వారికి సమాధానం చెప్పుకోలేని పరిస్థితి వస్తుందనే అభిప్రాయం మంత్రివర్గ సహచరుల్లో వ్యక్తమైనట్టు తెలిసింది.

# మేఘా సంస్థకు మరో అరుదైన అవకాశం..

(మొదటి పేజీ తరువాయి)

శివారులో ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులు ఉండేలా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మించాలని సంకల్పించారు. ఇటీవల రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 100కోట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అలాగే యూనివర్శిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రప్రభుత్వానికి అండగా ఉండేందుకు మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా యూనివర్సిటీ భవన నిర్మాణ బాధ్యతలను మేఘా ఇంజనీరింగ్ సంస్థ స్వీకరిస్తున్నట్లు ప్రకటించింది. శనివారం(అక్టోబర్ 26) సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో మేఘా సంస్థ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలోని కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించింది. ఈమేరకు సర్కార్ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా సంస్థ ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. అకడమిక్ బిల్డింగ్, వర్క్‌షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామన్న మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను మేఘా సంస్థ ప్రతినిధులు ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం తరఫున అందుకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా మార్పులతో ప్రతిష్టాత్మక నిర్మాణాకి సంసిద్ధత వ్యక్తం చేశారు మేఘా సంస్థ ప్రతినిధులు. ఇటీవల తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సమావేశంలో మంత్రులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి కీలక అంశాలను సమావేశంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలకు అధికారులు వివరించారు. యూనివర్శిటీ నిర్వహణకు ఎవరికి తోచింది వారు వివిధ రూపాలలో సహకారం అందించాలని సీఎం కోరారు. ఈ ఏడాది నుంచే స్కిల్ యూనివర్శిటీలో ప్రారంభించే పలు కోర్సులతోపాటు కీలక అంశాలను అధికారులు.. పారిశ్రామిక వేత్తలకు వివరించారు. తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న సీఎం ఆలోచన గొప్పదని పలువురు పారిశ్రామికవేత్తలు కొనియాడారు. మంచి విజన్ ఉన్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అంటూ ప్రశంసించారు. యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా నియమించారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేకు ఏడేండ్ల జైలు



దొంగతనం, ఇనుప ఖనిజం అక్రమ రవాణా కేసులో కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే సతీశ్ కృష్ణ సెయిల్, మరో ఆరుగురికి ప్రత్యేక కోర్టు ఏడేండ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధించింది. దీంతో ఆయన ఎమ్మెల్యే పదవికి అనర్హుడయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. న్యాయస్థానం జైలు శిక్ష విధించినందున సతీశ్‌ను వెంటనే ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించాలని అసెంబ్లీ స్పీకర్‌కు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కార్వార్ శాసనసభ్యుడిగా ఉన్న సతీశ్ కృష్ణ శ్రీ మల్లికార్జున షిప్పింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీగా చోరీ, మోసం, నేరపూరిత కుట్రలకు పాల్పడినట్టు మోపిన అభియోగాలు రుజువు కావడంతో ఆయనతో పాటు మరో ఆరుగురికి జైలు శిక్ష, రూ.6 కోట్ల జరిమానా విధిస్తూ న్యాయస్థానం గురువారం తీర్పు చెప్పింది.

## తల్లి పాలు పొందడం పసి బిడ్డ హక్కు.. చైల్డ్ వెల్ఫేర్ కమిటీపై కేరళ హైకోర్టు ఆగ్రహం

పసిబిడ్డను తల్లి నుంచి వేరు చేస్తారా? అంటూ కేరళ హైకోర్టు ఆ రాష్ట్రంలోని 'చైల్డ్ వెల్ఫేర్ కమిటీ'పై ఆగ్రహం వ్యక్తం చేసింది. పసిబిడ్డకు తల్లి పాలు పట్టడం, ఆ బిడ్డ తల్లి పాలను పొందడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కుకు సంబంధించిన అంశమని హైకోర్టు వ్యాఖ్యానించింది. పసిబిడ్డను తల్లికి అప్పగిస్తూ జస్టిస్ వీజీ అరుణ్ నేతృత్వంలోని ధర్మాసనం ఓ కేసులో శుక్రవారం తీర్పు వెలువరించింది. పసిపాప సంరక్షణను తండ్రికి అప్పగిస్తూ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జారీ చేసిన ఉత్తర్వులను కొట్టేసింది. సీడబ్ల్యూసీ నిర్ణయం వల్ల ఓ పసిబిడ్డ తల్లికి దూరమవ్వటం చాలా బాధాకరమని న్యాయమూర్తి అన్నారు.

# సమగ్ర కులసర్వేలో ప్రామాణిక పద్ధతులు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

పూర్వ ప్రొఫెసర్ బి.ఎల్. విశ్వేశ్వరరావులు వ్యవహరించారు. కార్యక్రమానికి ప్రధాన సమన్వయ కర్తలుగా ప్రొఫెసర్ మురళీమనోహర్, దేవుల సమ్మయ్యలు వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన పబ్లిక్ హియరింగ్‌లో పెద్దఎత్తున బి.సి., ఎస్.సి., ఎస్.టి. తదితర కులసంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొని, తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. పలు నిర్మాణాత్మక సూచనలను చేశారు. రాష్ట్రంలో కులసర్వే నిర్వహించడానికన్నా ముందే సమగ్రంగా అన్ని పక్షాలతో రాష్ట్రప్రభుత్వం చర్చలు, సమావేశాలు నిర్వహించాలని సూచించడం జరిగింది. ప్రభుత్వం ఎలాంటి ప్రామాణిక పద్ధతులు అవలంబిస్తున్నదో ప్రజలకు వివరించాలని కోరారు. బీహార్‌లో అక్కడి ప్రభుత్వం రాత్రింబవళ్లు కష్టపడి సమగ్ర కులసర్వే నిర్వహించడం జరిగిందని అయితే పలు నిర్దిష్ట విధానాలను అవలంబించక పోవడం వలన పాట్నా హైకోర్టు అక్కడి రిజర్వేషన్‌ల పెంపు చట్టంను కొట్టివేసిందని పలువురు పబ్లిక్ హియరింగ్‌లో సాధికారికంగా వివరించారు. అలాంటి ఇబ్బందికరమ్కైన పరిస్థితులు రాష్ట్రంలో తలెత్తకుండా ముందస్తుగానే అన్ని పద్ధతులను సమగ్రంగా ఆచరణలో పెట్టడం అవసరమని పలువురు సామాజికవేత్తలు, న్యాయ నిపుణులు సూచించారు. ఎన్యుమరేటర్స్‌గా ఎవరిని ఎంపిక చేస్తారో ఎన్యుమరేటర్స్‌కు శిక్షణ, వారు పాటించాల్సిన గైడ్ రూపకల్పనలో అవలంబించాల్సిన పద్ధతుల మీద కూడా పబ్లిక్ హియరింగ్‌లో పలువురు సోదాహరణంగా అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బీహార్‌లో అక్కడి రాష్ట్రప్రభుత్వ శాఖ



అయిన జి.ఎ.డి. ద్వారా కులసర్వేను నిర్వహించడం వలన పలు విమర్శలు, న్యాయపరమ్కైన ఇబ్బందులు, ఆ రాష్ట్రప్రభుత్వం ఎదుర్కొందని నేటి పబ్లిక్ హియరింగ్‌లో పలువురు న్యాయవాదులు ఆ వివరాలను సమావేశంలో చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన కులసర్వే కమిషన్‌ను నియమించాలని అందుకు అందుబాటులో ఉన్న కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ చట్టం-1952 ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. సేకరించబడే వివరాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించడము, తులనాత్మకంగా పరిశీలించడము మున్నగు అంశాలపై కృషిచేయడానికి నిపుణుల కమిటీలను ఏర్పాటు చేయాలని పబ్లిక్ హియరింగ్‌లో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. బి.సి. కమిషన్ చట్టంలో సర్వే చేయడానికి వీలుగా పలు సవరణలను తీసుకొచ్చి, బి.సి. కమిషన్‌ను కూడా ఇలాంటి కార్యక్రమాలలో పూర్తిగా ఉపయోగించుకోవచ్చునని పలువురు అభిప్రాయాలను వ్యక్తంచేశారు. ప్రభుత్వం కులసర్వే విషయంలో ఎలాంటి ప్రామాణిక పద్ధతులను అవలంబించ బోతున్నది, ఎలాంటి అంశాలను ప్రశ్నావళిలో చేర్చింది, ఎలాంటి విధాన నిర్ణయాలతో ముందుకు పోతున్నది అనే అంశాలపై అనేక సంశయాలు పబ్లిక్ హియరింగ్‌లో వ్యక్తమయ్యాయి. అన్ని సంశయాలకు, అనుమానాలకు నివృత్తిని కలిగించడానికి అఖిలపక్ష కులసంఘాల, అఖిలపక్ష రాజకీయ పార్టీలతో, సామాజికవేత్తలు, విషయ నిపుణులు, నిపుణత గలిగిన వివిధ సంస్థల ప్రతినిధులతో ప్రభుత్వం ప్రత్యేక సమావేశాలను నిర్వహించడం అనివార్యమ్కైందని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పబ్లిక్ హియరింగ్‌లో వ్యక్తమ్కైన అన్ని అభిప్రాయాలను పబ్లిక్ జ్యూరీప్యానెల్ వెంటనే ఒక నివేదిక రూపకల్పన చేసి, ప్రభుత్వానికి అందజేయనున్నట్లు సభకు అధ్యక్షత వహించిన దేవళ్ల సమ్మయ్య, సమన్వయకర్త కె.మురళీమనోహర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, ప్రొఫెసర్ బాగయ్య, డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, సతీష్ కొట్టె, వినోద్ కుర్వ, డాఎం వేణుయాదవ్, డాఎం తుల్జారాం సింగ్, డాఎం విజయ్‌కుమార్, కె.పి. మురళీకృష్ణ, వితోబా, నరహరి, నిమ్మల వీరన్న, సి.హెచ్.ఉపేంద్ర, విజయేందర్‌సాగర్, పిల్లి రాజమౌళి, కొన్నె శంకర్‌గౌడ్, అనిల్‌కుమార్, తుమ్మనాపల్లి శ్రీనివాస్, చింతగింజ శ్రీహరిరావు, శివశంకర్ యాదవ్, డాఎం శోపరి శంకర్ ముదిరాజ్, పొన్నం దేవరాజ్‌గౌడ్, ఎం.సేనాపతి, తదితర సుమారు 150 కుల సంఘాల ప్రతినిధులు, వివిధ రంగాల విషయ నిపుణులు, సామాజికవేత్తలు పెద్దఎత్తున పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు.

# మహారాష్ట్ర ఎన్నికలు.. మోదీ, షాతో సహా 40 మందిని స్టార్ క్యాంపెయినర్లుగా ప్రకటించిన బీజేపీ



త్వరలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టార్ క్యాంపెయినర్లను బీజేపీ ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా మొత్తం 40 మంది పేర్లను ప్రకటించింది. మహారాష్ట్ర లో మొత్తం 288 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్న విషయం తెలిసిందే. నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించి.. 23న ఫలితాలు వెల్లడించనున్నారు. రాష్ట్రంలో మొత్తం 9 కోట్ల 63 లక్షల మంది ఓటర్లు ఉండగా.. లక్షా 186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఈసీ ఇప్పటికే ప్రకటించింది. ఇక నవంబర్ 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగియనుంది.

## జైల్లో లారెన్స్ బిష్ణోయ్ ఇంటర్వ్యూ.. డీఎస్పీ సహా ఏడుగురు పోలీసులపై వేటు



లారెన్స్ బిష్ణోయ్ ఎవరి నోట విన్నా ఇదే మాట. ప్రస్తుతం అతను పంజాబ్‌లోని జైల్లో శిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే. అయితే, బాలీవుడ్ స్టార్ నటుడు సల్మాన్ ఖాన్‌కు వరుస హత్య బెదిరింపులు, బాబా సిద్ధిఖీ హత్య కేసు, జైల్లో ఉంటూనే టార్గెట్లను పూర్తి చేస్తుండటం వంటి కారణాలతో బిష్ణోయ్ పేరు దేశ వ్యాప్తంగా మార్మోగిపోతోంది. అయితే, గతంలో ఈ కరుడుగట్టిన గ్యాంగ్‌స్టర్‌ను జైల్లోనే కొందరు ఇంటర్వ్యూ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పంజాబ్ ప్రభుత్వం.. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న పోలీసు ఉన్నతాధికారులపై తాజాగా చర్యలకు ఉపక్రమించింది. జైల్లో శిక్ష అనుభవిస్తున్న బిష్ణోయ్‌ను ఇంటర్వ్యూ చేసేందుకు అనుమతించిన పోలీసులపై పంజాబ్ హోం శాఖ సస్పెన్షన్ వేటు వేసింది. సస్పెండ్‌కు గురైన వారిలో ఇద్దరు డీఎస్పీలు సహా ఏడుగురు పోలీసులు ఉన్నారు. ఈ మేరకు రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి గురుకీరత్ కిర్పాల్ సింగ్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 2022లో లారెన్స్ బిష్ణోయ్‌ను ఓ టీవీ ఛానెల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంటర్వ్యూ చేసింది. ఈ ఇంటర్వ్యూలను సదరు టీవీ ఛానెల్ ప్రసారం కూడా చేసింది. దీనిపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. దీనిపై హర్యానా హైకోర్టు విచారణకు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం.. బిష్ణోయ్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంటర్వ్యూ చేసినట్లు గుర్తించింది.

## చెంగల్పట్టులో వీధివీధికి వెలసిన నటుడు విజయ్ పోస్టర్‌లు..

తమిళనాడులోని చెంగల్పట్టు పట్టణంలో సందడి నెలకొంది. అక్కడ వీధివీధిన తమిళ స్టార్ హీరో విజయ్ పోస్టర్‌లు వెలిశాయి. విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కజగం పార్టీ కార్యకర్తలు ఎక్కడికక్కడ తమ అధినేత పోస్టర్‌లు ఏర్పాటు చేశారు. ఇంత హంగామా దేనికంటే విజయ్ టీవీకే పార్టీని స్థాపించిన తర్వాత అక్కడ ఎప్పుడు రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహించలేదు ఈ నేపథ్యంలో టీవీకే రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ నిర్ణయించారు. అందుకు అక్టోబర్ 27న ముహూర్తం పెట్టుకున్నారు.

## రైలు ప్రమాదానికి దారి తీసేలా మరో కుట్ర.. ట్రాక్‌పై ఆరు కిలోల బరువున్న చెక్క దిమ్మె



ప్రమాదాలకు దారి తీసేలా కుట్రపూరిత ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ట్రాక్‌లపై గ్యాస్ సిలిండర్లు, ఇనుప పట్టీలు ఉంచుతూ రైళ్లను పట్టాలు తప్పించేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఇప్పటికే ఇలాంటివి అనేక ఘటనలు వెలుగుచూశాయి. తాజాగా మరో కుట్ర బయటపడింది. ఉత్తరప్రదేశ్ లోని మలిహాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్‌పై దుండగులు చెక్క దిమ్మెను ఉంచారు. అక్టోబర్ 24న ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో 14236 నంబర్ గల బరేలీ %-% వారణాసి ఎక్స్‌ప్రెస్ రైలు పైలట్ ట్రాక్‌పై ఉన్న 6 కిలోల కంటే ఎక్కువ బరువున్న రెండు అడుగుల పొడవైన చెక్క దిమ్మెను గుర్తించారు. వెంటనే అత్యవసర బ్రేక్‌లు వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో దాదాపు రెండు గంటల పాటు ఆ మార్గంలో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. రంగంలోకి దిగిన అధికారులు ట్రాక్‌పై ఉన్న వాటిని తొలగించారు. ఆ తర్వాత భద్రతా తనిఖీల అనంతరం రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఘటనపై రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఇటీవలే దేశవ్యాప్తంగా రైళ్లను పట్టాలు తప్పించేందుకే అనేక కుట్రలు జరిగిన విషయం తెలిసిందే. రైలు ట్రాక్‌లపై వివిధ రకాల వస్తువులను అధికారులు గుర్తించారు. వీటిలో ఎల్‌పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ట్రాక్టర్లు, ఇనుప రాడ్‌లు, సిమెంట్ దిమ్మెలు, ఇసుక దిబ్బలు ఉన్నాయి. ఇలాంటి ఘటనలు ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌లోనే వెలుగు చూడగా.. ఆ తర్వాత పంజాబ్, జార?ండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ ప్రమాదాలు జరిగినట్లు రైల్వే శాఖ అధికారులు వివరించారు. ఇక జూన్ 2023 నుంచి ఇప్పటి వరకూ ఈ తరహా ఘటనలు 24 జరిగినట్లు తెలిపారు.

## ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల వేళ.. అన్ని విమానాలను రద్దు చేసిన ఇరాన్




ఇరాన్ పై ప్రతికారేచ్చతో రగిలిపోతున్న ఇజ్రాయెల్.. అన్నంత పనీ చేసింది. టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురిపించింది. ఇరాన్‌కు చెందిన సైనిక స్థావరాలే లక్ష్యంగా శనివారం తెల్లవారుజామున నుంచి ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌కు రాకపోకలు సాగించే అన్ని విమానాలను రద్దు చేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, భద్రతా సమస్యల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. తదుపరి నోటీసులు వచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఇరాన్ పౌర విమానయాన సంస్థ ప్రతినిధి జాఫర్ యాజర్లో వెల్లడించారు. అన్ని మార్గాల్లోని విమానాలను రద్దు చేసినట్లు స్పష్టం చేశారు. కాగా, ఈనెల 1న ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. దాదాపు 200 మిసైల్స్‌ను టెల్‌అవీవ్‌పై ప్రయోగించింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ అప్పట్లోనే ప్రతిజ్ఞ చేసింది. తాజాగా ఇరాన్‌పై ఐడీఎఫ్ ఎదురుదాడులతో విరుచుకుపడింది. మరోవైపు తాజా దాడులపై ఇరాన్ స్పందించింది. మూడు సైనిక స్థావరాలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకొని దాడులు చేసినట్లు తెలిపింది. ఈ దాడుల్లో పరిమితి స్థాయిలో మాత్రమే నష్టం వాటిల్లిందని వెల్లడించింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ ప్రకటన చేసింది.

# ఆ నాలుగు పదాలే సామాన్యుల వ్యథలకు నిలువుటద్దం : రాహుల్‌గాంధీ



లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఇటీవల ఢిల్లీలో ఓ బార్బర్ షాప్ కు వెళ్లారు. అక్కడ షేవింగ్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా తనకు షేవింగ్ చేసిన అజిత్ అనే బార్బర్‌తో రాహుల్‌గాంధీ ముచ్చటించారు. బార్బర్ తన సాధకబాధకాలను రాహుల్‌గాంధీతో పంచుకున్నాడు. రోజంతా కష్టపడి పనిచేసినా 'ఏమి మిగలడం లేదు (కుచ్ నహీ బచ్‌తా హై)' సార్ అని చెప్పాడు. బార్బర్‌తో సంభాషణలకు సంబంధించిన వీడియోను ఇవాళ రాహుల్‌గాంధీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. బార్బర్ అజిత్ చెప్పిన 'కుచ్ నహీ బచ్‌తా హై' అనే నాలుగు పదాల మాట దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలకు నిలువుటద్దమని తన సోషల్ మీడియాలో పోస్టులో రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న ధరలతో మంగలివాడి నుంచి చెప్పులు కుట్టేవాడి వరకు, కుమ్మరి వాడి నుంచి వడ్రంగి వరకు అందరి సంపాదన పడిపోతున్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పెరుగుతున్న ధరలతో సామాన్యులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ఎన్డీఏ సర్కారు తీరుతో.. కష్టపడి పనిచేసి షాపులు పెట్టుకోవాలని, సొంత ఇళ్లు కట్టుకోవాలని, ఆత్మగౌరవంతో బతుకాలని సామాన్యులు కంటున్న కలలు కలలుగానే మిగిలిపోతున్నాయని రాహుల్‌గాంధీ ఆవేదన వెలిబుచ్చారు. ప్రజల బతుకులు బాగుపడాలంటే ప్రభుత్వాలు తీసుకొచ్చే కొత్త పథకాలు వారి ఆదాయాన్ని పెంచేవిగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాహుల్‌గాంధీ బార్బర్‌తో మాట్లాడిన వీడియోను కాంగ్రెస్ పార్టీ కూడా సోషల్ మీడియాలో షేర్ చేసింది.



## రెండో జాబితా ప్రకటించిన శరద్‌పవార్ ఎన్సీపీ.. మరో 22 స్థానాలకు అభ్యర్థులు ఖరారు

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. వ్యూహ ప్రతివ్యూహాలు, అభ్యర్థుల ఎంపికలతో పార్టీలు బిజీబిజీగా ఉన్నాయి. మరోవైపు ఇప్పటికే టికెట్ ఖరారైన కొందరు అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసి ప్రచారాలు మొదలుపెట్టారు. మరికొందరు నామినేషన్‌లు వేసేపనిలో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో శరద్ పవార్ వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ () మరో 22 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఈ మేరకు ఎన్సీపీ-ఎస్‌సీపీ మహారాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ రెండో జాబితాను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు తాము మొత్తం 67 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించామని పాటిల్ చెప్పారు. అన్ని స్థానాల్లో గెలుపు తమదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీట్ల పంపకంపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ.. ఈ విషయంలో సమావేశాలు మగిశాయని చెప్పారు. ఇంకా ఏమన్నా చిన్నచిన్న మార్పులు ఉంటే ఫోన్‌లలో మాట్లాడుతామని అన్నారు. మొత్తానికి మహావికాస్ అఘాడీలోని మూడు పార్టీలు ఇంచుమించుగా 90 అసెంబ్లీ స్థానాల చొప్పున బరిలో దిగుతాయని జయంత్ పాటిల్ చెప్పారు. ఇంకా రెండు, మూడు స్థానాలు ఎక్కువతక్కువలు ఏమైనా ఉంటే.. బాలాసాహెబ్ థొరాట్ కచ్చితమైన లెక్కలు చెబుతారని అన్నారు. కాగా మహారాష్ట్రలోని మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు.



## కాలుష్య యమునా నదిలో ఢిల్లీ బీజేపీ చీఫ్ స్నానం.. ఆ తర్వాత ఆసుపత్రిలో చేరిక

దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యంగా మారిన యమునా నదిలో ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా స్నానమాచరించారు. 2025 నాటికి ఈ నదిని శుద్ధి చేస్తామని హామీ ఇచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. నది శుభ్రత కోసం కేటాయించిన నిధులను ఆప్ ప్రభుత్వం దుర్వినియోగం చేయడంతోపాటు అవినీతికి పాల్పడిందని వీరేంద్ర సచ్‌దేవా ఆరోపించారు. దీనికి గాను క్షమాపణ కోరడం కోసం నిరసనగా గురువారం ఐటీఓ సమీపంలోని యమునా ఘాట్‌లోని నీటిలో తన తలను ముంచారు. కాగా, కాలుష్య యమునా నదిలో స్నానమారించిన వీరేంద్ర సచ్‌దేవా అనంతరం అస్వస్థతకు గురయ్యారు. చర్మంపై తీవ్ర దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలతో ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో ఆయన చేరారు. పరీక్షించిన డాక్టర్లు వీరేంద్ర సచ్‌దేవాకు చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఇదంతా బీజేపీ డ్రామా అని ఢిల్లీ పర్యావరణ మంత్రి, ఆప్ సీనియర్ నేత గోపాల్ రాయ్ విమర్శించారు. ఉత్తర ప్రదేశ్, హర్యానాలోని బీజేపీ ప్రభుత్వాలు శుద్ధి చేయని పారిశ్రామిక వ్యర్థ జలాలతో యమునా నదిని కలుషితం చేస్తున్నాయని ఆరోపించారు.



## మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ రెండో జాబితా

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం కాంగ్రెస్ పార్టీ రెండో జాబితా ప్రకటించింది. మరో 23 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) సమావేశం తర్వాత రెండో జాబితాను శనివారం విడుదల చేసింది. కాంగ్రెస్, శివసేన (యూబీటీ) మధ్య వివాదంగా మారిన నాగ్‌పూర్ సౌత్ సీటు కాంగ్రెస్‌కు దక్కింది. ఈ నియోజకవర్గం నుంచి గిరీష్ కృష్ణరావు పాండవ్ బరిలోకి దిగనున్నారు. కాగా, తొలి జాబితాలో 48 మంది అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. వీరిలో 25 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు. తాజాగా 23 మందితో రెండో జాబితా రిలీజ్ చేసింది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు 71 మంది అభ్యర్థులను ప్రకటించింది. మరోవైపు మహారాష్ట్రలో ప్రతిపక్ష కూటమి అయిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)లో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. శనివారం సాయంత్రంలోగా భాగస్వామ్య పక్షాల మధ్య తుది సీట్ల పంపకం ఖరారవుతుందని పేర్కొంది. కాగా, మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరుగనున్నది.

## జార్ఖండ్ ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎమ్ఎస్ ధోనీ



త్వరలో జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్ నియమితులయ్యారు. ఎన్నికల ప్రచారంలో తన ఫొటోను వినియోగించుకునేందుకు ధోనీ సమ్మతించినట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఈ మేరకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కె.రవికుమార్ తాజాగా వెల్లడించారు. స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమం కింద ఓటర్లలో అవగాహన పెంచేందుకు ధోనీ కృషి చేయనున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ అధిష్టానం పిలుపు నరేందర్ రెడ్డి పరుగు



## ఎమ్మెల్యే గంగులను పరామర్శించిన ఎమ్మెల్యే లు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి

**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 26)**


మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ను శనివారం ఆయన నివాసంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పరామర్శించడం జరిగింది. ఇటీవల పరమపదించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి చిత్రపటానికి నేతలు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి, అనంతరం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ నేతలు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహన్, ఇన్నారెడ్డి, గడ్డం శ్రీరామ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, బోనాల మురళి మనోహర్, గంపల శ్రీనివాస్ నాకు, సలీముద్దీన్, దీకొండ శేఖర్ తదితరులు ఉన్నారు.




## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పుబ్యూరో కరీంనగర్ అక్టోబర్ 26)**

ఐక్యరాజ్యసమితి దినం, ప్రపంచ పోలియో దినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లోని ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు శనివారం సాయంత్రం లయన్స్ క్లబ్ కరీంనగర్ ప్రతినిధులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వీ సత్యవర్ధన్ రావు ,లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్ఢోషించుకుని దాన్ని సాధించేందుకు కఠోరంగా శ్రమించాలని సూచించారు. ఎంత కష్టమైనా వెనక్కి తగ్గకుండా లక్ష్యాన్ని సాధించేందుకు ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ఆర్ట్స్ కళాశాల లెక్చరర్లు ప్రిన్సిపాల్ ను క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ వీ సత్య వర్ధన్ రావు ,లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్ష, కార్యదర్శులు ముక్క శరత్ కృష్ణ మ్యాడమ్ శివకాంత్, ప్రోగ్రాం చైర్మన్ సింగమరాజు లయన్ మెంబర్ కంభం ప్రసాద్, లెక్చరర్లు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే కూనంనేని విజ్ఞప్తితో సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం

**భద్రాద్రికొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, అక్టోబర్ 26**

కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ హెచ్ఎండిఏ తరహాలో కొత్తగూడెం అర్బన్ డవలప్మెంట్ అథారిటీ (కుడ) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో నెంబర్ 177 జారీ అయ్యింది. 'కుడ' ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన ఫలితంగా ప్రభుత్వం జీవో జారీచేసింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు పారిశ్రామిక ప్రాంతాలుగా రోజురోజుకు విస్తరిస్తున్నాయని, షెడ్యూల్ భూములు, సింగరేణి, ఇతర పరిశ్రమల భూములు ఎక్కువగా ఉండటంతో 'కుడ' ఏర్పాటు వలన ఈ ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను అభివృద్ధిలో మహానగరాలకు ధీటుగా అభివృద్ధి సాధించాలంటే 'కుడ' ఏర్పాటు తప్పనిసరిగా గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 'కుడ' ఏర్పాటుకు ఆమోదం తెలిపి జీవో జారీచేసింది కూనంనేని తెలిపారు. అనతికాలంలో జంట పట్టణాలతోపాటు నియోజకవర్గం ఊహించని రీతిలో అభివృద్ధి సాదిస్తుందని, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. తన విజ్ఞప్తిపై స్పందించి 'కుడ' ఏర్పాటుకు జీవో జారీచేసిన ప్రభుత్వానికి కూనంనేని అభినందనలు తెలిపారు.

## డాక్టర్ నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ నజర్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 26)**



త్వరలో జరుగనున్న పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అన్ని పార్టీలు కసరత్తు మొదలు పెట్టాయి. సరైన అభ్యర్థికోసం అన్వేషణ చేస్తున్నాయి. మరోవైపు ఆశావహులు పట్ట భద్రులను ఓటర్లుగా నమోదు చేయించడంలో బిజీబిజీగా ఉన్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే,ఎప్పుడూ లేని విధంగా కోడ్ కూయక ముందే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై వాడివేడి పెరిగిపోతుంది. నోటిఫికేషన్ రాకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. అదృష్టం ఉంటే కోరుకున్న రాజకీయ పార్టీ నుంచి టికెట్ రావచ్చు అనుకుంటారు కొందరు. కానీ అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇప్పటికే ప్రచారంలో ముందు వరుసలో దూసుకుపోతున్న ప్రముఖ విద్యావేత్త ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డిని సరైన వ్యక్తిగా భావించి ఢిల్లీ పెద్దల నుండి పిలుపు వచ్చినట్లు తెలిసింది. నరేందర్ రెడ్డి గత కొన్ని నెలలుగా ప్రచారంలోకి దిగి తమదైన శైలిలో ప్రచారం చేపడుతూ ముందుకు దూసుకుపోతున్నారు. దీంతో పట్టభద్రుల మండలి పోరులో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆశావహులలో ముందు వరుసలో నిలిచారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై నజర్ వేసిన అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారిలో విద్యాసంస్థల అధినేతగా, సామాజికవేత్తగా, సంఘసంస్కర్తగా, ప్రజాబలం కలిగిన నాయకుడిగా వి నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడంతో పార్టీ అధిష్టానం నజర్ ఆయన పై పడింది. అంతేకాక నరేందర్ రెడ్డికి ఆయా జిల్లాల్లో పట్టభద్రుల నుంచి కూడా మద్దతు పెరుగుతుండటం, పట్టభద్రులను నమోదు చేయడంలో కూడా నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడం ఆయనకు కలిసి వచ్చిన అంశంగా భావిస్తున్నారు. పలువురు ఆశావహులు పోటీ పడుతుండటంతో ఈసారి డాక్టర్లు, విద్యావేత్తలు. న్యాయవాదులు, మేధావులు బరిలో ఉంటున్నట్లు ప్రకటించడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం ఎంతో ఛాలెంజ్ గా తీసుకొని గెలుపు గుర్రాన్ని బర్రిలో నిలపాలని భావిస్తుంది. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా విద్యావేత్త నరేందర్ రెడ్డి అయితే సరైన వ్యక్తి అని భావిస్తున్నట్లుగా తెలిసింది. అంతేకాకుండా ఇప్పటివరకు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29తో ముగియనుండడంతో అధిష్టానం ఈసారి కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇంకా ఆరు మాసాల సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ గెలుపు గుర్రాలపై దృష్టి సారించడముతో అక్టోబరులో గ్రాడ్యుయేట్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఇప్పటినుంచే ఆశావహులు సైతం ఎన్ రోల్ పై పోకస్ పెట్టడంతో పాటు టిక్కెట్టు కోసం కూడా పోటీ పడుతున్నారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా సరైన వ్యక్తిగా భావించిన పార్టీ అధిష్టానం ఆల్ఫోర్స్ విద్యాధినేత వి.నరేందర్ రెడ్డి అయితేనే సరైన వ్యక్తిగా భావించి ఆయనకు శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి పిలుపు రావడం ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లడం చర్చనీయాంశమయింది. నరేందర్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ఉండడం, తన స్టూడెంట్స్ పట్టభద్రులు సుమారు 40 వేలకు పైగా ఉండి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సిద్ధంగా ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశం. అందరికంటే ముందుగా నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచార కార్యాలయాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ లో ప్రారంభించడంతో పాటు ప్రచారంలో దూసుకుపోవడం, ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా నైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించడంతో అధిష్టానం అలాంటి వ్యక్తిని ముందే పార్టీ టికెట్ ఇచ్చి ప్రకటిస్తే 100% విజయం సాధిస్తాడని నిర్ధారణకు వచ్చినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ విద్యావేత్త నరేందర్ రెడ్డి కి శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి నుంచి పిలుపు రావడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు వెళ్లడం ఆయన వర్గీయుల్లో టికెట్ నరేందర్ రెడ్డి కి వస్తుందన్న చర్చ మొదలైంది. కచ్చితంగా నరేందర్ రెడ్డికి అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందన్న ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. ఒకవేళ ఆయనకు టికెట్ కనుక ఇచ్చినట్లయితే గెలుపు నల్లేరు మీద నడకే నని.. భారీ మెజారిటీతో గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అభిమానులు, ఆయన పూర్వ విద్యార్థులు, పట్టభద్రులు పలు విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# మారుతున్న కాలానికి అనుగుణంగా శిక్షణ

## శనిగరం సమీపంలో చేపల మార్కెట్

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ అక్టోబర్ 26)**


సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం రిజర్వాయర్ లో ప్రభుత్వం అందజేసిన ఉచిత చేప పిల్లలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట ఇంచార్జి పూజల హరికృష్ణ శంకర్ రాథోడ్ రాష్ట్ర మత్స్య శాఖ అడిషనల్ డైరెక్టర్ సిద్దిపేట ఫిషరీస్ అధికారులు ఈఎన్సి సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి ఆర్డీవో నియోజకవర్గ ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాలకు మరింత న్యాయం చేయాలని ఆర్థికంగా ఎదగాలని చేప పిల్లల పంపిణీ గతానికి మించి చేస్తున్నట్టు తెలిపారు.గతంలో చేప పిల్లల పంపిణీకి సంబందించిన బకాయిలను త్వరగా విడుదల చేస్తామన్నారు. చేప పిల్లల పంపిణీ దిగ్విజయంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గంగపుత్ర, ముదిరాజ్ లు ఆర్థికంగా ఎదగడానికి కుల వృత్తి ఉపయోగ పడుతుందని అన్నారు. సిద్దిపేట జిల్లాలో మత్స్య సహకార సంఘాలు ఉన్న వాటికే పరిమితం కాకుండా నీటి నిల్వలు ఉన్న దగ్గర కూడా చేప పిల్లలు విడుదల చేయాలని కలెక్టర్ ను కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి చెరువులో చేప పిల్లలు విడుదల చేసుకునే బాధ్యత మీదే అని మంత్రి అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కుల వృత్తులు మారాలని అభిప్రాయ పడ్డారు. మత్స్య శాఖకు సంబంధించి మొబైల్ మార్కెట్ లు, అమ్ముకోవడానికి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శనిగరం సమీపంలో ప్రభుత్వ స్థలంలో చేపల మార్కెట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇందుకు అవసరమైన స్థలాన్ని సేకరించాలని హౌఆర్డీవో ను ఆదేశించారు. శనిగరం గెస్ట్ హౌజ్ ను ఆదునీక రిస్తామని మంత్రి ప్రభాకర్ ప్రకటించారు. అలాగే ఇక్కడ టూరిజం అభివృద్ధి చేస్తామని అన్నారు. మత్స్య సంపద, పశు పోషణ , పాలు , కోళ్ల పెంపకం పై ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు. ఆయిల్ ఫాం, డ్రాగన్ ఫ్రూట్ ,చేపల చెరువు , కోళ్ళు అవులు గేదెల పెంపకంపై రైతు వేదికల వద్ద అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.బ్యాంకర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి రుణాలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నట్టు తెలిపారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ద్వారా, కుల వృత్తుల ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా శిక్షణ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. డబుల్ రోడ్ల నిర్మాణం పూర్తి అయిన దగ్గర అవెన్యూ ప్లాంటేషన్ కింద రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటలని ఆదేశించారు. విదేశాల్లో లక్షల్లో జీతాలు వచ్చే విధంగా ట్రైనింగ్ ఇచ్చి ఎంప్లాయ్మెంట్ వీసా ఇచ్చి పంపించే కార్యక్రమం చేపడతామని మంత్రి తెలిపారు.

## స్థానిక ఎన్నికలకు పార్టీశ్రేణులను సన్నద్ధం చేయాలి

### ఎంఐఎం పార్టీ అధినేత ఓవైసీ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 26)**

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు మండల జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను ఆదేశించారు. ఎంఐఎం పార్టీ కేంద్ర కార్యాలయం దారుస్సలాంలో శనివారం ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ని, గులాం అహ్మద్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడినట్లు తెలిపారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పోటీ చేయడానికి తమ అధినేత గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను కలుపుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటుతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. హైదరాబాద్ మాదిరిగా కరీంనగర్ పట్టణంలో రాత్రి 12 గంటల వరకు వ్యాపార వాణిజ్య సముదాయాలను తెరిచి ఉండేలా చొరవ తీసుకోవాలని తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి విన్నవించినట్లు గులాం అహ్మద్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఎంఐఎం పార్టీ కోరుట్ల పట్టణ కమిటీ పార్టీ ఎన్నికలు జరుగుతాయని, సోమవారం పెద్దపల్లి పట్టణ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు ఎంఐఎం పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్ రానున్నారని పేర్కొన్నారు. ఆయన పర్యవేక్షణలో ఈఎన్నికలు జరుగుతాయని తెలిపారు.



# సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్ అక్టోబర్ 26**

కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ .పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచనల మేరకు ఈరోజు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్క్ నుండి మొదలయ్యి, ముర్రేడు వాగు బ్రిడ్జి,గణేష్ టెంపుల్,సూపర్ బజార్, బస్టాండ్ సెంటర్,పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రామవరం మీదుగా రుద్రంపూర్ పార్క్ వరకు సాగింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్,ఎస్పీ తో పాటు జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, ఓఎస్డి సాయిమనోహర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, కొత్తగూడెం 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్,3టౌన్ సీఐ శివప్రసాద్, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనా రెడ్డి,ఆర్ఐలు రవి, సుధాకర్, కృష్ణారావు మరియు ఎస్సైలు,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.ఎంతో ఉత్సాహంగా ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొని సుమారుగా 13 కిలోమీటర్లు సైకిల్ తొక్కి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.సందర్భం ఏదైనా సరే నిత్యం ప్రజలకు సేవలందిస్తూ,శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతూ అహర్నిశలు కష్టపడేది పోలీస్ శాఖ అని అన్నారు.దేశ సరిహద్దుల్లో పహారా కాస్తూ ఉగ్రవాదుల నుండి,విద్రోహక శక్తుల నుండి మనల్ని కాపాడుతూ ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని అన్నారు.వారి త్యాగాలు చిరస్మరణీయమని, ఎల్లప్పుడూ వారిని స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను మనం నిర్వహించుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రక్తం గడ్డ కట్టే చలిలో దురాక్రమణలను అడ్డుకొని దేశం కోసం తమ ప్రాణాలనర్పించిన పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మరువకూడదని అన్నారు.దేశ అంతర్గత భద్రతలో భాగంగా విధులు నిర్వర్తిస్తూ ప్రతి ఏడాది ఉగ్రవాదుల చేతుల్లో,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు.వారందరిని స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు ఈ సంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేసారు.విధి నిర్వహణతో పాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.



## నూరేళ్ల నా ఊరు" గేయ కావ్యానికి గాయకుల ఎంపిక

### 29 న సిద్దిపేటలో జరిగే కార్యక్రమాన్ని కళాకారులు సద్వినియోగం చేసుకోవాలి

**సిద్దిపేటజిల్లా,ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

నూరేళ్ల నా ఊరు" గేయ కావ్యానికి ఉమ్మడి మెదక్ జిల్లా గాయకుల ఎంపిక ఈ నెల 29 న సిద్దిపేట లో జరుగుతుందని కవి, గాయకులు వరంగల్ శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చారిత్రక పాటలో పాల్గొనడానికి మంచి అవకాశమన్నారు.100సంవత్సరాల పల్లె చరిత్ర, మానవ జీవన విధానం, సంస్కృతి, సాంప్రదాయాలను, మానవీయ విలువలను చాటి చెప్పే విధంగా గాయకుల ఎంపిక చేస్తామన్నారు. అప్పటి యాస భాషలతో కూడినమొబైల్ విలువైన సాహిత్యాన్ని భావితరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో 243 చరణాల గేయకావ్యాన్ని రచించి, దీనిని 243 మంది గాయనీ గాయకులతో పాడించి చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలు చేయాలనే ఆలోచనతో ముందుగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి గాయనీ గాయకులను ఎంపిక చేసే కార్యక్రమం మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం మ్మడి మెదక్ జిల్లా కళాకారులందరూ తరలివచ్చి ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కవి రచయిత వరంగల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ నెల 29 న మంగళవారం ఉదయం 10:30గంటలకు కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీవానుభవ మండపం లో గాయకుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ళాకారులు చీకోడు నరసింహులు, మద్దెల నర్సింలు, డప్పు బాబు, జూపాక శివ, గోల్కొండ బుచ్చన్న, ముక్కపెల్లి శ్రీనివాస్, వెంకటాపురం రవి, వెంకట్రావుపేట గణేష్, కల్వకుంట స్వామి, ఎర్రవల్లి శ్రీనివాస్, కొమ్ము రవీందర్, పిన్నింటి దాసు, చిట్యాల రమేష్, ఐనపూర్ రాజు, కొమ్ము ఎల్లన్న, ఏర్పుల క్రాంతి పాల్గొన్నారు.

## ఆర్టీవో ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రజిక వృత్తిదారుల సంఘం భద్రాచలం పట్టణ కమిటీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్,అక్టోబర్ 26**

భద్రాచలం రవాణా శాఖ కార్యాలయం నందు ఆర్టీవోగా బాధ్యతలు స్వీకరించిన సంఘం వెంకట పుల్లయ్య నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పవృక్షం అందజేసిన తెలంగాణ రజిక వృత్తిదారుల సంఘం భద్రాచల పట్టణ కమిటీ.గుడిపల్లి లక్ష్మీకాంత్ రాజమండ్రి వెంకటేశ్వరరావు గడ్డం సాంబశివరావు, వడ్లకుంట సూర్యనారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రజిక వృత్తిదారుల సంఘం వారు మాట్లాడుతూ భద్రాచలంలో పెరుగుతున్న రవాణా ట్రాఫిక్ దృష్ట్యా ప్రతి ఒక్కరూ కూడా రోడ్డు భద్రత నియమాలు పాటించి సక్రమంగా వారి గమ్యస్థానాలు చేరే విధంగా నిత్యం కృషి చేసే వ్యక్తుల్లో ఆర్టీవో వెంకట పుల్లయ్య ఒకరని తెలియజేశారు. తదుపరి ఆర్టీవో అధికారి మాట్లాడుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ పట్నంలో వాహనాలు నడుపు వారికి అవగాహన సదస్సులు ఎప్పటికప్పుడు జరుపుతూ ప్రజలకి ట్రాఫిక్ పైన అవగాహన తీసుకొచ్చే విధంగా బాధ్యతలు జరుగుతానని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా పట్నంలో ఓవర్ లోడ్ తో వెళ్లే వాహనాలను గుర్తించి నాకు సామాన్య ప్రజలైన పత్రిక ప్రతినిధులైన ప్రజాస్వాములైన సమాచారం ఇస్తే వాటిపైన తగిన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.






## జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం : పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ హామీ

### జర్నలిస్టు ఇళ్ల నిర్మాణం కోసం మరో 1 ఎకరా స్థలం మంజూరీ కోసం ప్రయత్నం.

### శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీని కలిసిన జర్నలిస్టులు.

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

తెలంగాణ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని శనివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (%ఖఔజీ%) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, ఈ స్థలం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో మరో 1ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంజూరీ చేసే విధంగా ఎమ్మెల్యే గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు. %ఖఔజీ% రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం భూమిని ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో ఉన్న మరో 1 ఎకరా స్థలాన్ని మంజూరు చేయించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ లో కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని తెలిపారు. చందానగర్ సర్వే నెంబర్ 152లో 1 ఎకరా స్థలం మంజూరు కోసం తాను గతంలో హామీ ఇచ్చానని, సదరు స్థలం జర్నలిస్టుల హౌసింగ్ కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తాను జర్నలిస్టులకు అండగా ఉంటానని, సమిష్టి కృషితో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుందామని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జర్నలిస్టు నాయకులు జగన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్, వినయ్ కుమార్, బేగ్, కిషోర్ లతో పాటు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, మండల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టర్ మొడెం వంశీని ఘనంగా సన్మానించిన పూసం రవికుమారి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్ అక్టోబర్ 26**

భద్రాచలం పెన్షనర్స్ భవనం నందు సౌత్ ఆఫ్రికా నందు జరిగిన ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రథముడిగా నిలిచి 677.50 విభాగంలో ప్రథముడిగా నిలిచి బంగారు పధకం సాధించి మరియు జాతీయ పోటీలలో 15 పతకాలు సాధించి భద్రాచల ప్రాంతానికి మరియు సిటీ స్టైల్ జిమ్ కి పేరు తెచ్చిన మొడెం వంశీని ఘనంగా సన్మానించారు, అదేవిధంగా సిటీ స్టైల్ జిమ్ నిర్వాహకులు గొంగడి రామిరెడ్డి ని కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొడెం వంశీకి హూమన్ రైట్స్ జిల్లా కార్యదర్శి పూసం రవికుమారి ఘనంగా శాలువ తో సన్మానించి 1500/- రూపాయలు ఇచ్చి అభినందించారు.శనివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో జిమ్ ట్రెజరర్ వెంకటకృష్ణ మహంతి, అధ్యక్షులు భూషణ్ రావు, చిట్టే లలిత, పామ రాజు తిరుమలరావు, కడాలి నాగరాజు, లకావత్ వెంకటేశ్వర్లు, హనుమంతరావు, శేఖర్ మాస్టర్, మణి కుమారి,రామరాజు పాల్గొన్నారు.



## అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలు ఆవిష్కరణ.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్ అక్టోబర్ 26**

భద్రాచలం డివిజన్ దుమ్ముగూడెం చిన్నారుల గూడెం గ్రామంలో కొరసా రామలక్ష్మి అధ్యక్షతన అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా రైతు సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సున్న వీరభద్ర మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర కి ప్రభుత్వం కొనుగోలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు లక్షల రుణమాఫీ చేయాలని కొత్త రుణాలు ఇవ్వాలని పత్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతు బీమా రైతు బంధు రైతంగానికి వ్యవసాయ పరికరాలు పూర్తి సబ్సిడీకి ఇవ్వాలని తెగిపోయిన చెరువులు రిపేరు చేయాలని పూడిక తీయాలని తాలిపేరు ప్రాజెక్టు నీరు రైతులందరికీ అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కన్నయ్య లక్ష్మి సునీషు పున్నమ్మ సాయన్న రామ్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సమక్షంలో టీయూడబ్ల్యూజేలో చేరిన సీనియర్ జర్నలిస్టులు.

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ సమక్షంలో శేరిలింగంపల్లి కి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టు టియుడబ్ల్యూజేలో చేరారు. టిఎస్ యుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్ లు మరికొందరు జర్నలిస్టులతో కలిసి టియుడబ్ల్యూజేలో చేరారు. నూతనంగా యూనియన్ లో చేరిన వారిని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని అల్లం నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, జర్నలిస్టులు శశిధర్ శాస్త్రి, మహేష్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.





## పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

పట్టణ పురవీధుల గుండా అమరవీరులను స్మరించుకుంటూ కొనసాగిన సైకిల్ ర్యాలీ. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఈరోజు ఉదయం హైదరాబాద్ రోడ్డు శ్రీనివాస్ థియేటర్ వద్ద సిద్దిపేట ఏసిపి జి మధు, జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి జి మధు, మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఈరోజు సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని. పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ ఎస్ఐ నరసింహారావు, మరియు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ రగడ.

**మంత్రి సీతక్కను కలిసిన నారాయణరావు పటేల్ వర్గీయులు.**

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 26)**

నిర్మల్ జిల్లా భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ల నియామకంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన కార్యకర్తలకు అవకాశం ఇవ్వకుండా ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన నేతలకు డైరెక్టర్ల పదవి ఇవ్వడం ఏంటని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు నారాయణ రావు పటేల్ వర్గీయులు ఫిర్యాదు చేశారు. మొదటి నుంచి పార్టీలో కొనసాగుతూ, చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణరావు పటేల్ రాసిన లేఖను, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జిమంత్రికి అందజేసినట్లు తెలిసింది, బైంసా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కొందరు డైరెక్టర్లు ఎన్నికల్లో ఇతర పార్టీలకు పనిచేశారని, వారికి ఎట్లా పదవులు ఇస్తారని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది, ప్రస్తుతం బాసర ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ ల పదవులు, ఆత్మ చైర్మన్ తో పాటు ఇతర పదవులు కష్టపడ్డ కార్యకర్తలకు ఇవ్వాలని వారు విన్నవించారు. ఇటీవల పార్టీలో చేరిన వారిపై సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. మంత్రి సీతక్కను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ రామచంద్రారెడ్డి, బాసర మాజీ సర్పంచ్ ముమ్మాయి రమేష్, ప్రేమ్ నాథ్ రెడ్డి, బెజ్జంకి ముత్యం రెడ్డి, కుబీర్ మండల కాంగ్రెస్ నాయకులు రమేష్,తో పాటు పలువురు ఉన్నారు..



**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

**శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విపంచి స్కూల్ అఫ్ కూచిపూడి డాన్స్ మరియు నృత్య నిర్వాణసంయుక్త నిర్వహణ లో కళాకారులూ కామాక్షి ప్రదీప్, దీపశిక, పూర్ణిమ, తపస్వి, వేదం గాయత్రీ, కావ్య, ప్రమీల మొదలైన వారు కౌత్వం, జతిస్వరం, సిద్ధివినాయకం, బ్రహ్మంమొకటే, భామాకలాపం, పరులన్న మాట, బృందావన, భో శంభో, స్వగతం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్బంగా శిల్పారామం ఆవరణలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వారి అద్వర్యం లో తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ మరియు ఇండియన్ మిలట్రీ వారు సంయుక్త నిర్వహణ లో "మిలట్రీ మరియు పోలీస్ బ్యాండ్ " ని సమర్పించారు.**




# ఆరుగ్యారెంటీల అమలులో వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని విమర్శించే అర్హత కాంగ్రెస్ నేతలకు లేనేలేదు

### రైతన్నలను దగా చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### టిఆర్ఎస్ నేత ఎడవల్లి కొండల్ రెడ్డి ధ్వజం

**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజా తీర్పు ప్రత్యేక ప్రతినిధి హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 10 నెలలు కావస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేక పోయిందని... హామీలు అమలు చేస్తున్నామని మంత్రులతో సహా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రతిరోజు ప్రకటనలు గుప్పిస్తున్నారని... వాస్తవానికి ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడో చేతులెత్తేసిందని హుజురాబాద్ సింగిల్ విండో చైర్మన్... స్థానిక వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ అయినటువంటి ఎడవల్లి కొండల్ రెడ్డి ఆరోపించారు. శనివారం సాయంత్రం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వ్యవసాయదారులకు పూర్తిగా రుణమాఫీ జరగలేదని... 50 శాతం మంది వ్యవసాయదారులకు ఇంకనూ రుణమాఫీ అందవలసి ఉందని ... సాంకేతిక కారణాలు పేరు చెప్పి ఈ 50% మంది వ్యవసాయదారులకు రుణమాఫీని ఎగవేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు కొండారెడ్డి ఆరోపించారు. రుణమాఫీ అందని రైతన్నల జాబితా వ్యవసాయ శాఖ అధికారుల వద్ద... ప్రభుత్వం వద్ద ఉన్నప్పటికీ సాంకేతిక సమస్యల పేరుతో రైతు సోదరులను మభ్యపెడుతున్నట్లు ఆయన ఆరోపించారు. ఇంతవరకు తెలంగాణ రైతులకు రైతు భరోసా మంజూరు చేయడం లేదని... గిట్టుబాటు ధరలు కల్పించడం లేదని... తమది రైతు పక్షపాత ప్రభుత్వమని చెప్పుకోవడమే తప్ప రాష్ట్ర రైతాంగానికి ఇప్పటివరకు వీసమెత్తు సహాయం చేయలేదని కొండల్ రెడ్డి విమర్శించారు. వ్యవసాయదారుల పేరు చెప్పుకునే కనీస అర్హత కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేస్తామని... తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని పదేపదే ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంతవరకు నిరుద్యోగుల విషయంలో తీసుకున్న సముచితమైన నిర్ణయం ఏ ఒక్కటి లేదని... ప్రస్తుతం తెలంగాణలోని నిరుద్యోగులు రోడ్లమీదకు వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు ... రాస్తారోకోలు చేసే పరిస్థితి దాపురించడం దారుణమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు 2500 ఆర్థిక సహాయం అలాగే ఉండిపోయిందని.... నిరుద్యోగ భృతి ఊసే లేదని... రాష్ట్రంలో అభివృద్ధి అనేది నామమాత్రంగా కూడా జరగడంలేదని... అన్ని వర్గాల ప్రజలు ఎంత తొందరగా తిరిగి కెసిఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందా అని ఎదురుచూస్తున్నట్లు కొండల్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కౌశిక్ రెడ్డి నిజమైనా హీరో కాబట్టే మొన్నటి ఎన్నికలలో గెలిచాడని... మళ్లీ రాజీనామా చేసి గెలుపొందాలని ప్రణవ్ వంటి నేతలు డిమాండ్ చేయడంలో ఏమాత్రం అర్థం లేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రిపై మంత్రులపై కాంగ్రెస్ పార్టీ నేతలపై కౌశిక్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు సమంజసమైనవేనని... దమ్ముంటే ఆయన చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని నిరూపించాలని ఈ సందర్భంగా కొండల్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు సవాల్ చేశారు. విలేకరుల సమావేశంలో చిన్న పాపయ్యపల్లి.... పెద్ద పాపయ్య పల్లి తాజా మాజీ సర్పంచులు.... పార్టీ మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ పై నిప్పులు చెరిగిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ

### రాజీనామా చేసి మళ్లీ గెలిచే దమ్ముందా?

### గెలిపించకపోతే ఆత్మహత్య చేసుకుంటానని ప్రజలను బెదిరించింది నీవు కాదా?

### దళితులను నట్టేట ముంచిన కౌశిక్ కు మాట్లాడే అర్హత ఉందా?

### హుజురాబాద్ లో నీ అరాచకాలు ఇక ఎంతో కాలం సాగవని తెలుసుకో!

### సీఎం.. మంత్రులపై కౌశిక్ వ్యాఖ్యలు పూర్తిగా అర్ధరహితం


### కౌశిక్ వ్యాఖ్యలకు ప్రణవ్ కౌంటర్

**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రత్యేక ప్రతినిధి హుజురాబాద్**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై... రాష్ట్రంలోని మంత్రులపై శుక్రవారం హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ భవన్లో చేసిన ఆరోపణలలో ఏమాత్రం నిజం లేదని... ఆయన చేసిన ప్రకటన అర్థరహితమైనదని... ఒక శాసన సభ్యుడిగా హుందాగా ప్రవర్తించకుండా... కౌశిక్ రెడ్డి ప్రతిసారి దిగజారుడు మాటలు మాట్లాడుతుండడం పట్ల హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ బాబు తీవ్ర ఆగ్రహం... ఆక్షేపణ వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిపాలనను గాలికి వదిలేసి... ప్రజల కష్ట సుఖాలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రితో సహా మంత్రులందరూ టూర్లకు పరిమితమవుతున్నారంటూ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలలో ఏ మాత్రం నిజం లేదని ప్రణవ్ వ్యాఖ్యానించారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపురంలోని తన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఒకరోజు ముందు కౌశిక్ రెడ్డి చేసిన అసంబద్ధ వ్యాఖ్యలకు కౌశిక్ దీటుగా సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రచారం ముగింపు దశకు చేరుకున్నవేల తన ఓటమి ఖాయమని నిర్ధారించుకున్న కౌశిక్ రెడ్డి చివరి నిమిషంలో తనకు ఓట్లు వేయకుండా ప్రత్యర్థికి ఓట్లు వేసి తనను ఓడించినట్లయితే తనతో సహా తన కుటుంబం మొత్తం ఎన్నికల ఫలితాల రోజు ఆత్మహత్య చేసుకుంటామని... మా కుటుంబ శవయాత్రకు ప్రజలందరూ రావాల్సి ఉంటుందని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని... ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని... పదవి కోసం ప్రజలను బెదిరించి సానుభూతితో రాష్ట్రంలో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాదా అని ప్రణవ్ బాబు సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో గల 119 నియోజకవర్గాలలో పోటీ చేసిన ఏ పార్టీ అభ్యర్థి కూడా ఇలా దిగజారి మాట్లాడలేదని ఆయన గుర్తు చేశారు. తన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడాన్ని కౌశిక్ రెడ్డి నేటికీ సమర్థించుకోవడం క్షమించరాని విషయమని ప్రణవ్ పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఊరురా... ఇబ్బడి ముబ్బడిగా కురిపించిన హామీలను ఒక్కటంటే ఒక్కటి కూడా కౌశిక్ రెడ్డి నెరవేర్చలేదని... ఇచ్చిన హామీలపై ప్రజలు తిరగబడతారని కౌశిక్ రెడ్డికి తెలుసునని... అందువల్లనే ఏదో ఒక కొత్త సమస్యను తెరమీదకు తీసుకువచ్చి ప్రజల ఆలోచన తన మీద లేకుండా చూసుకోవడంలో కౌశిక్ రెడ్డి సిద్ధహస్తుడని ప్రణవ్ ఆరోపించారు. హుజురాబాద్ శాసనసభ్యుడిగా గెలుపొంది దాదాపు పది నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు పది రూపాయల అభివృద్ధి కూడా చేయని అసమర్థుడు మన ఎమ్మెల్యే కావడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. కౌశిక్ రెడ్డి గతంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కూడా ఈ ప్రాంతానికి వీసమెత్తు న్యాయం చేయలేదని... అప్పుడు కూడా ఇతరులపై తరచుగా ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకుని కాలయాపన చేశాడని ఆరోపించారు. ముఖ్యమంత్రిపై... మంత్రులపై... కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై విమర్శలు చేసే బదులు తాను ఎమ్మెల్యే పదవికి ఎంతవరకు న్యాయం చేస్తున్నానని కౌశిక్ అంతర్మదనం చేసుకొని తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలిచి వచ్చే దమ్ము ఆయనకు ఉందా అని ప్రణవ్ ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన శాసనసభ్యుల గురించి మాట్లాడే నైతిక అర్హత కౌశిక్ రెడ్డికి ఏమాత్రం లేదని... గత పది సంవత్సరాలలో కెసిఆర్ ఎంతోమంది మాజీ తెలుగుదేశం పార్టీ నేతలను పార్టీలో చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. ఈ విషయంలో ముందుగా సమాధానం చెప్పి ఆ తర్వాత మీ పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపుల గురించి మాట్లాడాలని ఆయన సూచించారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో స్కాములు జరిగాయని... అందుకు విరుద్ధంగా గత పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అవసరమైన స్కీములను అమలు చేస్తున్నామని... టిఆర్ఎస్ పార్టీ స్కాములను నమ్ముకుంటే... కాంగ్రెస్ పార్టీ స్కీములను నమ్ముకుని పరిపాలన కొనసాగిస్తున్నదని ప్రణవ్ ఉదహరించారు. తరచుగా హైదరాబాద్

మిగతా 7లో



## చిరుత దాడికి పశువులు భలి

**స్పందించని అటవీ శాఖ అధికారులు.**

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 26)**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని సహాయాద్రి అడవిలో చిరుత దాడులు పెరుగుతున్నాయి. మూడు రోజులుగా పశువులను మేపడానికి వెళ్ళినప్పుడు, చిరుతలు మేకలపై దాడి చేస్తూ వాటిని చంపుతున్నాయి. శనివారం రవీంద్ర నగర్ తండాలో మేకల కాపరి మూడు మేకలను చిరుతలు తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ దాడుల వల్ల గ్రామస్థులు భయంతో ఉన్నారు. ప్రత్యేకంగా ఈప్పచెలమే, పెండల్దరి, కుప్టి దుప్పెతాండ, కౌట్ల బి, హనుమాన్ తండా, రవీంద్ర నగర్ తండా, మహావీర్ తండా ప్రజలు ప్రాణ భయంతో గడుస్తున్నారు. ప్రతిరోజూ అటవీ అధికారులకు ఈ విషయాన్ని తెలియజేస్తున్నప్పటికీ, వారు స్పందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. గ్రామస్తులు ఎవరూ ప్రాణ నష్టం కాకుండా, వెంటనే చిరుతను పట్టుకొని పులుల సంరక్షణ కేంద్రానికి పంపాలని డిమాండ్ చేస్తున్నారు. అటువంటి చర్యలు తీసుకోకపోతే, గ్రామాలలో కూడా చిరుతలు సంచరించి ప్రజలకు ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని వారు తెలియజేశారు.

## ఆపద అంటే నేనున్నానంటున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

నా గ్రామస్తులకు ఆపదొచ్చిందంటే నేనున్నానంటున్నా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న చిర్ర ఈరమ్మకు ఆర్థికసాయం రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన చిర్ర ఈరమ్మ మన గ్రామ మాజీ వార్డ్ మెంబర్ గత కొద్ది రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతు తొర్రూర్ యాదగిరి ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన చిర్ర సప్తగిరి, యుగంధర్ కుమారులు వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న సమాచారం తెలుసుకున్న మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 10,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. చిర్రా ఈరమ్మకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను సూచించారుఈ ఓదార్పులో లేతకుల మహేందర్ రెడ్డి, యాదవ రెడ్డి, సురేందర్ రెడ్డి, కోల సంపత్, వారి కుమారులు పాల్గొన్నారు..



# గ్రామాలను కలుపుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 177 వెంటనే రద్దు చేయాలి...!

## సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, అక్టోబర్ 26**

సేవాలాల్ సేన సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగింది ఈ సమావేశానికి ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ కొత్తగూడెం పాల్వంచ పట్టణాలు పరిసర గ్రామాలను కలుపుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 177 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు జిల్లా కేంద్రంగా ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా అడుగులు వేయడం వల్ల ఏజెన్సీ గిరిజన ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు ఏజెన్సీ హక్కులను గిరిజన ప్రజలు కోల్పోతారని వారికి రావాల్సిన ఉద్యోగాలు గిరిజన హక్కులు అన్ని కూడా హరిస్తాయని అన్నారు అభివృద్ధికి ఎవరు అడ్డంకి కాదని ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్నా కూడా లక్ష్మీదేవి పల్లి ,చుంచుపల్లి ,సుజాతనగర్ ,మండలాలలో ఉన్న గ్రామాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ ఉన్నాయని అన్నారు చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ ఉదాహరణగా తీసుకుంటే మున్సిపల్ కార్పొరేషన్ కంటే ఎక్కువ అభివృద్ధి చెందుతూ వస్తుందని ఈ మండలంలో సీఎంఆర్ షాపింగ్ మాల్స్, జీవి మాల్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్స్ ,మరెన్నో కార్పొరేట్ సంస్థలు ఏజెన్సీ ప్రాంతంలోనే ఉన్నాయి కాబట్టి అభివృద్ధికి ఏజెన్సీ గ్రామాలు ఏ మాత్రం అడ్డంకి కాదని అన్నారు ఇది కేవలం కుట్రపూరితంగా ఈ గ్రామాలను మున్సిపల్ కార్పొరేషన్ చేసి అక్కడున్న గిరిజన ప్రజల భూములను లాక్కునిందుకే కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల జోలికి వస్తే తాడో పేడో తేల్చుకోవడనికి సేవాలాల్ సేన వెనుకడుగు వేయదని అన్నారు. భారత రాజ్యాంగం ఏజెన్సీ చట్టాలను గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ప్రత్యేక చట్టాలు ఈ జిల్లాలో అమలౌతున్నాయని,వాటిని కొంతమంది బడాబాబుల అభివృద్ధి కోసం చేస్తున్న ప్రచారం అని అన్నారు. గిరిజన ప్రజలను అభివృద్ధి పేరిట మోసం చేయాలని చూస్తున్న స్థానిక MLA. 5వ షెడ్యూల్ భూభాగంలో ఉన్న ప్రాంతాలు1/70 చట్టం,పీసా చట్టం అమలులో ఉన్న ప్రాంతంలో ఈ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ భాగాన్ని అభివృద్ధి పేరిట విధ్వంసానికి పాల్పడటం మానుకోవాలని హెచ్చరించారు. మున్సిపల్ కార్పొరేషన్ వలన ఏజన్సీ గిరిజన ప్రజలకు ఎలాంటి లాభమో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఏజెన్సీ 5వ షెడ్యూల్ ప్రాంతాన్ని మున్సిపల్ కార్పొరేషన్ చేయడం వలన స్వయం 100 రోజుల ఉపాధి, ఐటీడీఏ, ద్వారా వచ్చే అభివృద్ధి పథకాలు సర్పంచ్ ,ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు ,ఎంపీపీ, వంటి పదవులతో పాటు వివిధ రకాల ఉద్యోగాలు గిరిజన ప్రజలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని, పీసా చట్టం ప్రకారం పీసా గ్రామ సభల ద్వారా చేసే అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కోల్పోతారని అన్నారు. కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి,సుజాతనగర్, పాల్వంచ మండలాల లోపల కొన్ని ఏజెన్సీ గ్రామాలను కలుపుకొని మున్సిపల్ కార్పొరేషన్ చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని హెచ్చరించారు. లేనియెడల దశల వారిగా ఉద్యమాలు ఆందోళనలు కార్యక్రమాలకు సేవాలాల్ సేన తీసుకుంటు%శీ%దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ రాందాస్ నాయక్ రాజేందర్ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## స్వచ్ఛందంగా ముధోల్ బంద్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 26)**

హిందువుల ఆత్మాభిమానమైన దేవి దేవతల విగ్రహాలను ధ్వంసం చేయడం ద్వారా హిందూ సంస్కృతిని నాశనం చేయాలన్న దుర్మార్గపు చర్యను నిరసిస్తూ శనివారం ముధోల్ మండల కేంద్రంలో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. వ్యాపారాస్తులు, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించడంతో బస్టాండ్ అంత నిర్మానుష్యంగా మారింది. అనంతరం ఉత్సవ కమిటీ, హిందువాహిని, బీజేపీ నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీకాంత్ కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్లోని ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ, హిందువాహిని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంవిఎకు ఆప్ ప్రచారం

న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నిర్ణయించింది. మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) తరపున ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (యుబిటి), శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి – ఎస్‌పి, కాంగ్రెస్‌తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) తరపున కేజ్రీవాల్ ప్రచారం చేస్తారని ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ శనివారం తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ నేతృత్వంలోని అధికార జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) తరపున కూడా కేజ్రీవాల్ ప్రచారం చేస్తారని చెప్పారు.

## వ్యవసాయ, ఉద్యాన మరియు ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారులకు సాగుపై అవగాహన ,,,

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**



జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై శనివారం ఐడి ఓసి లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన మరియు ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారుల శిక్షణ మరియు సాగుపై అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని పంట సాగు పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు రైతుల గుర్తింపు, మొక్కలు నాటడం, ఎరువుల యాజమాన్యం, వ్యాధి తెగుళ్ల నివారణ, అంతర్ పంట సాగు మరియు పంటకోత పద్ధతులపై అధికారులకు జిల్లా కలెక్టర్ మనుచౌదరి దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వం ద్వారా వారికి కల్పిస్తున్న సబ్సిడీ మరియు డిఆర్డిఓ ద్వారా అందించే ప్రోత్సాహం గురించి సంపూర్ణ సమాచారాన్ని మొదటగా అధికారులు అవగతం చేసుకోవాలని, అనంతరం రైతు సాగు సమస్యలను పరిష్కరించడం తో పాటు అభివృద్ధి దిశగా కృషి చేయాలన్నారు. ఇకపై ప్రతి నెల మండలంలోని వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్ ఫెడ్ సిబ్బంది సమిష్టిగా షెడ్యూల్ ను రూపొందించుకొని దాని ప్రకారం రైతుల వద్దకు వెళ్లడం, ఆయిల్ పామ్ సాగుకు వారిని ప్రోత్సహించడం, రైతువేదికలలో అవగాహన సదస్సులను నిర్వహించడం వంటి కార్యక్రమాలు రూపొందించాలని తెలిపారు. సాగులో రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను గురించి వారిద్వారా తెలుసుకోని ఎప్పటికప్పుడు వాటిని మీ రికార్డులలో నమోదు చేసుకొని పై అధికారులకు పంపించాలని ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన మరియు ఆయిల్ ఫెడ్ శాఖల మండల అధికారులు సమన్వయంతో మండలాల్లో పర్యటించాలని, జిల్లాలోని ప్రతి నియోజక వర్గం వారీగా జిల్లా స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పై రాష్ట్ర మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, వారి ఆలోచనలకు తగ్గట్టుగా అధికారులు కృషి చేయడం మాత్రమే కాకుండా బయట జిల్లాల నుండి ఆయిల్ పామ్ సాగు గురించి తెలుసుకోవడానికి మన జిల్లాకు వచ్చేలా సాగు అభివృద్ధిని ఆచరణలో సాధించి చూపించాలని ఆకాక్షించారు. ప్రగతిని సాదించడంలో అధికారులు ఖచ్చితంగా ఉండాలని, ఎవరైన నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తించినట్లయితె వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఆయిల్ పామ్ తో పాటు అంతర్ పంట సాగు కూడా జరిగేలా చూడాలని వాటికి సంబంధించిన నివేధికను ప్రతి నెల పంపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చివరగా ప్రతి మండలం వారిగా టార్గెట్, అచ్చివ్ మెంట్, సాదించాల్సిన ప్రగతికి కావాల్సిన సమయం తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాబివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, వ్యవసాయ శాస్త్రవేత్త సుబ్బారావు, వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి.... జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల.

## నిర్మల్ పట్టణంలో పోలీసుల సిబ్బంది బైక్ ర్యాలీ.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 26)**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలాలో భాగంగా నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బంది శనివారం నిర్వహించిన బైక్ ర్యాలీనీ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ప్రారంభించి ర్యాలీ లో పాల్గొన్నారు. బైక్ ర్యాలీని నిర్మల్ పట్టణంలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయం లోని అమరవీరుల స్థూపం వద్ద నుండి ప్రారంభమై మంచిర్యాల ఎక్స్ రోడ్ నుండి ఎస్పి క్యాంప్ కార్యాలయం, బస్టాండ్, అంబేత్కర్ చౌరస్తా నుండి తిరిగి అమరవీరుల స్థూపం వరకు ఉత్సాహంగా సాగింది.ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ సైనికుల్లగా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని, ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని,అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ వారి మన్నలను పొందేలా విధులు నిర్వహిస్తున్నామని,పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, వాహనదారులు ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల వాళ్ళ జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం ఉందని,రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన వాహనదారులు మరణించడం జరుగుతోందని,ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పి తో పాటు ఏఎస్పి అవినాష్ కుమార్ సి.ఐలు గోపినాథ్, నైలు, నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రేమ్ కుమార్, మల్లేష్, రామ కృష్ణ, రవీందర్, ఆర్ ఐ లు రామ్ నిరంజ రావు, శేఖర్, రమేష్, ఎస్ఐ లు శ్రీనివాస్, శంకర్, అశోక్, గణేష్, లింబద్రి, రాహుల్, రమేష్, భాస్కర్ చారి , సాగర్ రెడ్డి, సాయి కుమార్, రాజేశ్వర్ గౌడ్, హనుమండ్లు, శ్రీకాంత్, సుమలత, జ్యోతి మని, సుమంజలి, ఆర్.ఎస్సైలు, వినోద్, రవి కుమార్, సాయి కృష్ణ, రాజా శేఖర్, ఎం.రవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## దళారులకు ధాన్యం విక్రయించొద్దు......

### ఎమ్మెల్యే రామారావ్.

**ప్రజాతిర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 26)**

రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించకూడదని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ రైతులకు సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు. శనివారం కుంటాల మండలం లింబా (కె), అంబకంటి, నర్సాపూర్ (జి) మండలంలోని డోంగుర్ గావ్, చాక్పల్లి, బూరుగుపల్లి, తదితర గ్రామాలలో, డీసీఎంఎస్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రంలను వినియోగించుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే కౌశిక్ పై నిప్పులు చెరిగిన హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ

(ఆరోపేజీ తరువాయి)

తెలంగాణ భవన్ లో కూర్చుని కాంగ్రెస్ ప్రభుత్వం పై... మంత్రులపై... చివరకు ముఖ్యమంత్రి పై కౌశిక్ రెడ్డి అసత్యమైన... ఆధార రహితమైన ఆరోపణలు చేయడానికి అలవాటు పడ్డారని... తరచుగా విమర్శలు చేస్తూ పత్రికా ముఖంగా వార్తల్లో వ్యక్తిగా నిలిచినంత మాత్రాన గొప్ప వ్యక్తులు కారని... కౌశిక్ రెడ్డి గురించి... ఆయన జీవిత చరిత్ర గురించి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు... అన్ని పార్టీల నేతలకు చాలా స్పష్టంగా తెలుసునని... ఒక్క కౌశిక్ రెడ్డికి మాత్రమే ఈ విషయం తెలియదని ప్రణవ్ చురకలు అంటించారు. మాజీ మంత్రులు కేటీఆర్... హరీష్ రావులతో పాటుగా తమ అధినేత కెసిఆర్ తదితరుల మెప్పు పొందడానికి కౌశిక్ రెడ్డి తరచుగా ప్రెస్ మీట్ ల పేరుతో హంగామా చేయడం డ్రామాల్లో జోకర్ పాత్రను గుర్తు చేస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. కౌశిక్ రెడ్డి బ్లాక్ మెయిల్ స్టార్ అని... సూసైడ్ పేరుతో హుజురాబాద్ లో గెలిచాడని తాను గతంలోనే ప్రకటించిన విషయాన్ని ప్రణవ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు హుజురాబాద్ మార్కెట్ కమిటీ విషయంలో ఈ ప్రాంతం వారికి కౌశిక్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశాడని... అలాగే ఆ పదవిలో ఉండి కూడా దళిత బంధు ఈ ప్రాంత దళిత కుటుంబాలన్నింటికీ అందించడంలో కౌశిక్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యాడని... కౌశిక్ రెడ్డి వల్లనే హుజురాబాద్ నియోజకవర్గంలో అనేక దళిత కుటుంబాలకు దళిత బంధు పూర్తిగా దక్కలేదని... కేవలం ఈ ప్రాంత దళిత కుటుంబాలను ఓట్ల కోసమే కౌశిక్ వారిని వాడుకున్నారని ప్రణవ్ ఆరోపించారు. ఎమ్మెల్సీగా... ప్రభుత్వ విప్పుగా దాదాపు రెండు సంవత్సరాల పాటు కీలక బాధ్యతలు నిర్వహించిన కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు వీసమ్మెత్తు అభివృద్ధి పనులను కూడా మంజూరు చేయించలేదని... ఈ పదవులలో ఉన్నప్పుడు తాను ఈ ప్రాంతానికి ఏం చేశాడో చెప్పగలిగే దమ్ముందా అని ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల స్వల్ప కాలంలోనే 10 లక్షల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగిందని.... హుజురాబాద్ జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు 30 లక్షల రూపాయల చొప్పున నిధులను మంజూరు చేశామని ప్రణవ్ ఈ సందర్భంగా ప్రకటించారు. అలాగే దమ్మక్కపేట గ్రామానికి సంబంధించిన నీటి సమస్యను పరిష్కరించే దిశగా పనులు జరుగుతున్నాయని... హై స్కూల్ గ్రౌండ్ కు సంబంధించిన సమస్యలపై కూడా ఫోకస్ చేయడం జరిగిందని... ఈ రెండింటికి సంబంధించిన ప్రొసీడింగ్స్ త్వరలోనే ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని నిరుద్యోగులకు టిఆర్ఎస్ ప్రభుత్వం చుక్కలు చూపించిందని... వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా... జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా నిరుద్యోగుల జీవితాలతో టిఆర్ఎస్ ప్రభుత్వం ఆటలాడుకుందని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనని ప్రణవ్ గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా తాను ప్రభుత్వానికి... ఈ ప్రాంత ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తున్నదని... పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ అన్నదాతలకు టిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా రైతాంగాన్ని మోసం చేసిందని... కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల స్వల్ప వ్యవధిలోనే రుణమాఫీ వంటి అతి కీలకమైన సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందని... సాంకేతిక కారణాలతో రుణమాఫీ పొందని వారికి కూడా త్వరలో న్యాయం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రణవ్ బాబు వెల్లడించారు.

## ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్‌ల మూత

న్యూఢిల్లీ : ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)ల విషయంలో పౌర సంఘాలు, వ్యక్తులు తమ ఆందోళ వ్యక్తం చేశారు. మరింత ప్రజాస్వామ్య, ప్రజాస్ఫూర్తి గల సంస్థలకు దారి సుగమం చేసేందుకకు ఆ రెండు సంస్థలను మూసివేయాలని డిమాండ్ చేశారు. సుస్థిరత, సమానత్వానికి ప్రాధాన్యతనిచ్చే కొత్త ప్రజాస్వామ్య, వికేంద్రీకరణ ఆర్థిక వ్యవస్థను రూపొందించాలని వారు పిలుపునిచ్చారు. దాదాపు 200 మంది తమ సంతకాలతో కూడిన ఒక ప్రకటనను విడుదల చేశారు. గత 80 ఏళ్లుగా పపంచబ్యాంకు, ఐఎంఎఫ్‌లు వలసవాద తర్కం, దోపిడీకి మూలాధారమైన అభివృద్ధి, ఆర్థికీకరణ నమూనాను ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్లోబల్ సౌత్ నుంచి గ్లోబల్ నార్త్‌కు సంపదను నిరంతరం బదిలీ చేయటంలో ఈ సంస్థలు దోహదపడ్డాయని ఆరోపించారు. దేశాలను తీవ్ర అప్పుల ఊబిలో బంధించి.. వాటి సహజ వనరులపై సార్వభౌమాధికారాన్ని కోల్పోయేలా చేస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ తీసుకొచ్చిన విధానాలను వీరు తప్పుబట్టారు. వీటి కారణంగా నీరు, విద్యుత్, విద్య, వైద్యం, రవాణాతో సహా అవసరమైన ప్రజా సేవల ప్రయివేటీకరణకు దారితీసిందని పౌర సంఘాల నాయకులు, కార్యకర్తలు ఆరోపించారు. వీటి స్థానంలో తగిన ప్రాధాన్యత కలిగి ఉండే కొత్త సంస్థల ఏర్పాటు అవసరమని పిలుపునిచ్చారు. ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ 80వ వార్షికోత్సవం సందర్భంగా భారత పౌర సమాజం కొత్త ప్రజాస్వామ్య ఆర్థిక వ్యవస్థకు పిలుపునిచ్చింది.



## భారత్‌కు కాంస్యం... సుల్తాన్ జోహర్ కప్

సుల్తాన్ జోహర్ కప్‌లో భారత యువ హాకీ జట్టు కాంస్య పతకం సొంతం చేసుకుంది. శనివారం జరిగిన వర్గీకరణ పోరులో భారత్ 3-2 (పెనాల్టీ షూటౌట్)తో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది మ్యాచ్ నిర్ణీత సమయంలో ఇరు జట్ల గోల్స్ 2-2తో సమం కావడంతో విజేతను నిర్ణయించేందుకు పెనాల్టీ షూటౌట్ తప్పనిసరైంది. షూటౌట్‌లో గుర్‌జ్యోత్‌సింగ్, మన్మీత్‌సింగ్, సౌరభ్ ఆనంద్ గోల్స్ చేశారు. గోల్‌కీపర్ బిక్రమ్‌జీత్‌సింగ్..ప్రత్యర్థి స్ట్రైకర్ల గోల్స్‌కు అడ్డుగోడగా నిలిచాడు.



## న్యూజిలాండ్‌కు చెక్.. కాంస్యంతో గర్జించిన టీమిండియా

ప్రతిష్ఠాత్మక సుల్తాన్ ఆఫ్ జొహార్ కప్‌లో భారత జూనియర్ హాకీ జట్టు కాంస్యంతో గర్జించింది. ఉత్కంఠ పోరులో న్యూజిలాండ్ ను ఓడించి మువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో స్కోర్లు సమం కాగా షూటౌట్ నిర్వహించారు. అందులో 3-2తో సత్తా చాటిన టీమిండియా కంచు మోత మోగించింది. దాంతో, పుణే టెస్టులో న్యూజిలాండ్ చేతిలో భారత జట్టు ఓటమితో దిగాలు చెందిన అభిమానులు హాకీ వీరుల విజయంతో కొంత ఊరట చెందుతున్నారు. మలేషియాను ఓడించి కాంస్య పతక పోరుకు అర్హత సాధించిన భారత జట్టుకు న్యూజిలాండ్ గట్టి పోటీనిచ్చింది. ఆట మొదలైన 11వ నిమిషంలోనే గుర్జొత్ సింగ్ తొలి గోల్ కొట్టాడు. ఆ తర్వాత మన్మీమ్మత్ సింగ్ 20వ నిమిషంలో గోల్ చేయగా.. కివీస్ తరఫున ఆఖరి అర్ధభాగంలో బ్రైన్(51), జాంటీ ఎల్మెస్(57)లు గోల్ సాధించారు. దాంతో, నిర్ణీత సమయం ముగిసే సరికి ఇరుజట్లు తలా రెండేసి పాయింట్లు (2-)2 స్కోర్ చేశాయి.



# 12 ఏండ్ల తర్వాత భారత్‌కు సిరీస్ ఓటమి

**భారత్‌కు భంగపాటు! సొంతగడ్డపై తమకు తిరుగులేదనుకున్న టీమ్ఇండియాకు ఊహించని రీతిలో చుక్కెదురైంది. బెంగళూరు ఓటమిని మరిపిస్తూ పుణెలో సిరీస్‌ను సమం చేస్తారనుకున్న మనోళ్లు అన్నింటా విఫలమైఘోర అపజయాన్ని మూటగట్టుకున్నారు. గత కొన్నేండ్లుగా అప్రతిహత విజయాలతో వరుసగా 18 సిరీస్‌లతో దూసుకెళుతున్న టీమ్ఇండియాకు న్యూజిలాండ్ బ్రేక్ వేసింది. సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ పుణె టెస్టులో కివీస్ విజయదుందుభి మోగించింది.సాంట్నర్ ఆరు వికెట్ల విజృంభణతో రోహిత్‌సేన కుప్పకూలింది. జైస్వాల్, జడేజా అంతోఇంతో పోరాడినా..మిగతావాళ్లు బ్యాట్లు ఎత్తేయడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఫలితంగా పుష్కరం (12 ఏండ్ల) తర్వాత భారత్‌కు సిరీస్ పరాజయం ఎదురైతే..దాదాపు 70 ఏండ్ల తర్వాత కివీస్ తొలిసారి చారిత్రక టెస్టు సిరీస్ విజయాన్ని సొంతం చేసుకుని కొత్త చరిత్ర లిఖించింది. ఇన్నేండ్లుగా సాధ్యం కాని అరుదైన రికార్డును కివీస్ సొంతం చేసుకుంది.**

భారత్‌కు ఘోర పరాభవం. తమ స్పిన్ తంత్రంతో దశాబ్దాలుగా ప్రత్యర్థి జట్లపై అసమాన విజయాలతో దూసుకెళుతున్న టీమ్ఇండియా దుర్భేద్యమైన కోటకు బీటలు పడ్డాయి. కొరకరాని కొయ్యగా, తీరని కలగా మిగిలిన భారత్‌లో భారత్‌పై టెస్టు సిరీస్ విజయాన్ని న్యూజిలాండ్ ఇన్నేండ్లకు సాకారం చేసుకుంది. ముచ్చటగా మూడు రోజుల్లోనే ముగిసిన రెండో టెస్టులో కివీస్ 113 పరుగుల తేడాతో భారత్‌పై చారిత్రక విజయాన్ని సొంతం చేసుకుంది. తద్వారా 1955 నుంచి భారత్‌లో పర్యటిస్తున్న కివీస్ తొలిసారి టెస్టు సిరీస్ విజయాన్ని ముద్దాడింది. కివీస్ నిర్దేశించిన 359 పరుగుల లక్ష్యఛేదనలో భారత్..245 పరుగులకు పరిమితమైంది. స్టార్ స్పిన్నర్ మిచెల్ సాంట్నర్(6/104) ధాటికి టీమ్ఇండియా బ్యాటర్లు కుదేలయ్యారు. యశస్వి జైస్వాల్(77), జడేజా(42) మినహా మిగతా బ్యాటర్లు చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేకపోయారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 198/5తో మూడో రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన కివీస్..255 పరుగులకు ఆలౌటైంది. సుందర్(4/56), జడేజా(3/72), అశ్విన్(2/97) రాణించారు. ఫిలిప్స్(48 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 13 వికెట్లతో జట్టు చిరస్మరణీయ విజయంలో కీలకమైన సాంట్నర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఇరు జట్ల మధ్య వచ్చే నెల 1 నుంచి ముంబైలో మూడో టెస్టు జరుగనుంది. కివీస్ లెఫ్టార్మ్ స్పిన్నర్ సాంట్నర్ మళ్లీ విజృంభించాడు. భారత స్పిన్నర్లు అంతగా ప్రభావం చూపని పిచ్‌పై సాంట్నర్ వికెట్ల వేట కొనసాగించాడు. తొలి ఇన్నింగ్స్ దూకుడుకు కొనసాగింపుగా సాంట్నర్ ఆరు వికెట్ల విజృంభణతో భారత్ ఓటమి వైపు నిలిచింది. నిర్దేశిత లక్ష్యఛేదనలో టీమ్ఇండియాకు మెరుగైన శుభారంభం దక్కలేదు. కెప్టెన్ రోహిత్‌శర్మ(8) మరోమారు నిరాశపరిచాడు. జైస్వాల్, గిల్(23) ఇన్నింగ్స్‌ను గాడిలో పడేసే బాధ్యతను భుజానేసుకున్నారు. ముఖ్యంగా జైస్వాల్ మెరుగైన పరిణతి కనబరిచాడు. చక్కని ఆటతీరుతో కివీస్ బౌలర్లను ఎదుర్కొంటూ పరుగులు సాధించాడు. సాఫీగా సాగుతున్న ఇన్నింగ్స్‌లోగిల్‌ను ఔట్ చేయడం ద్వారా సాంట్నర్..కివీస్‌ను పోటీలోకి తీసుకొచ్చాడు. లంచ్ విరామం వరకు 81/1తో మెరుగ్గా కనిపించిన టీమ్ఇండియా ఆ తర్వాత సాంట్నర్ స్పిన్ మాయాజాలంతో వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. జైస్వాల్, పంత్(0), కోహ్లీ(17), సర్ఫరాజ్‌ఖాన్(9) తేలిపోయారు. సుందర్(21) ఉన్నంతలో ఆకట్టుకున్నాడు. ఆఖర్లో జడేజా, అశ్విన్(18) కివీస్‌ను నిలువరించేందుకు ప్రయత్నించినా లాభం లేకపోయింది. మొత్తంగా స్పిన్‌తో పడగొడుదామనుకున్న భారత్ అదే ఉచ్చులో చిక్కుకుని ఊహించని పరాజయాన్ని ఖాతాలో వేసుకుంది.

## ఐటీఎఫ్ చాంప్ కార్తీక



ఐటీఎఫ్ టెన్నిస్ టోర్నీల్లో రాష్ట్ర యువ ప్లేయర్ హర్ష కార్తీక్ టైటిళ్ల జోరు కొనసాగుతున్నది. వరల్డ్ టెన్నిస్ టూర్‌లో భాగంగా ఇథియోపియాలో జరిగిన ఐటీఎఫ్ జూనియర్ టోర్నీలో కార్తీక టైటిల్ విజేతగా నిలిచింది. శనివారం జరిగిన బాలికల సింగిల్స్ ఫైనల్లో కార్తీక 6-4, 6-2తో బ్రూనా లియోటో(బ్రెజిల్)పై అద్భుత విజయం సాధించింది. ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన కార్తీక..టోర్నీ మొత్తమ్మీద ఒక్క సెట్ కూడా ప్రత్యర్థికి చేజార్చుకోలేదు.

## ధోనీ తర్వాత సీఎస్కేను నడిపించేది అతడే.. వేలానికి వచ్చాడంటేనా..?



ఐపీఎల్ 18వ సీజన్‌కు ముందు రిటెన్షన్ జాబితాకు కౌంట్‌డౌన్ మొదలైంది. మరో 5 రోజుల్లో అన్ని ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకుంటున్న ఆటగాళ్ల పేర్లను బీసీసీఐ కి చెప్పేయనున్నాయి. దాంతో, ఆ ఆరుగురి ఎంపికపై జట్లు ఇప్పటికే కసరత్తును పూర్తి చేశాయి. ఈ నేపథ్యంలో మహేంద్ర సింగ్ ధోనీ ని చెన్నై సూపర్ కింగ్స్ 'అన్‌క్యాప్డ్ ప్లేయర్'గా ఆడిస్తుందా? లేదా అని అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇదే విషయమై సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పందిస్తూ ధోనీ మాకింకా ఏమీ చెప్పలేదని కుండబద్ధలు కొట్టేశాడు.



## పెళ్లైన హీరోతో ఎంగేజ్మెంట్.. రూమర్స్ పై హీరోయిన్ రియాక్షన్ ఇదే..

ప్రస్తుతం బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ ఫుల్ జోష్ మీదుంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. ఇటీవలే తెలుగులో సరిపోదా శనివారం మూవీతో విజయం సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో న్యాచురల్ స్టార్ నాని హీరోగా నటించారు. అయితే కొద్ది రోజులుగా ఈ బ్యూటీ గురించి వస్తున్న రూమర్స్ పై తాజాగా క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం తెలుగు, తమిళంలో వరుస ఆఫర్స్ అందుకుంటూ చాలా బిజీగా ఉంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. అయితే ఇటీవల కొన్ని రోజుల క్రితం కోలీవుడ్ నటుడు జయం రవి, నటి ప్రియాంక మోహన్ ఫోటో ఒకటి నెట్టింట తెగ వైరల్ అయ్యింది. అందులో జయం రవి, ప్రియాంక మెడలో దండలు వేసుకుని ఫోటోలకు ఫోజులిచ్చారు. దీంతో వీరిద్దరికి నిశ్చితార్థం జరిగిందంటూ వార్తలు నెట్టింట వినిపించాయి. తాజాగా ఆ రూమర్స్ పై స్పందించింది ప్రియాంక. వచ్చిన కథనాలు చూసి తాను షాకయ్యానని.. ఇలా జరుగుతుందని అసలు ఉహించలేదని తెలిపింది. జయం రవి, తాను కలిసి బ్రదర్ సినిమా కోసం వర్క్ చేశామని.. ఆ సినిమా ప్రమోషన్లలో ఆ ఫోటో రిలీజ్ అయ్యిందని తెలిపిందే. ఆ సినిమాలో తామిద్దరం మెడలో పూలదండలు వేసుకుని ఉంటామని.. దాంతో అది నెట్టింట వైరల్ గా మారడంతో.. అది చూసిన చాలా మందికి మా ఇద్దరికి ఎంగేజ్మెంట్ అయిందనుకున్నారని చెప్పుకొచ్చింది. వరుస షూట్స్ తో బిజీగా ఉంటడంతో ఆ విషయం తన దృష్టికి రాలేదన తెలిపింది. ఆ సమయంలో వచ్చిన రూమర్స్ నిజమని నమ్మిన టాలీవుడ్ ఇండస్ట్రీలోని కొందరు ఫ్రెండ్స్ తనకు కాల్స్ చేసి కంగ్రాట్స్ చెప్పారని.. దీంతో ఏం జరుగుతుందో తనకు అర్థం కాలేదని తెలిపింది.





## 'కంగువ', 'మట్కా'లకు పోటీగా వస్తున్న హనుమాన్ దర్శకుడు

తెలుగు అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు మేనల్లుడు.. ప్రముఖ పారిశ్రామికవేత్త జయదేవ్ గల్లా తనయుడు అశోక్ గల్లా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవకీ నందన వాసుదేవ . జాంబిరెడ్డి, హనుమాన్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథనందిస్తుండగా.. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం విడుదలకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం రీసెంట్‌గా విడుదల తేదీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాను నవంబర్ 14న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే ఇదే రోజున టాలీవుడ్ నుంచి వరుణ్ తేజ్ మట్కాతో పాటు కోలీవుడ్ నుంచి సూర్య కంగువ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.



## తొలి నాటకంతోనే ఉత్తమ నటుడిగా అవార్డు..

టాలీవుడ్‌లో పరిచయం అక్కర్లేని పేరు మెగాస్టార్ చిరంజీవి. కొణిదెల శివశంకర వరప్రసాద్‌గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత చిరంజీవి పేరు మార్చుకుని తెలుగు ఇండస్ట్రీలో అగ్ర నటుడిగా ఎదగడమే కాకుండా ఇండియాలోనే అత్యధిక పారితోషికం తీసుకున్న నటుడిగా రికార్డు కూడా సృష్టించాడు. ఇప్పుడు బుక్ మై షో లాంటి ఆన్‌లైన్ టికెట్ వెబ్‌సైట్స్ ఉన్నాయి కానీ అప్పట్లో మెగాస్టార్ సినిమా విడుదల అవుతుందంటే చాలు అభిమానులతో పాటు సినీ లవర్స్ థియేటర్ల ముందు క్యూ కట్టేవారు. ఇక చిరంజీవి వెండితెర పైకి రాకముందు రంగస్థలం మీదా నాటకాలు వేసిన విషయం తెలిసిందే. అయితే రంగస్థలం మీదా తాను వేసిన తొలి నాటకమే తనకు ఉత్తమ నటుడిగా అవార్డు తీసుకువచ్చింది అంటూ 50 ఏండ్ల నాటి జ్ఞాపకాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నాడు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ.. 'రంగస్థలం' మీద నా తొలి నాటకం 'రాజీనామా'. నర్సాపుర్‌లోని వైఎన్ఎమ్ కాలేజీలో ఈ నాటకం జరిగింది. కోన గోవింద రావు గారి రచనలో నా తొలి గుర్తింపు ఇది. ఈ నాటకంలో నటన వలన ఉత్తమ నటుడిగా అవార్డు కూడా అందుకున్నాను. నటుడు కావాలన్న కళ ఇక్కడినుంచే మొదలైంది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020